Licensed to post without Prepayment No. J/Nellore/003/15-17 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03
నెల్లూరు, 06.05.2016, శుక్రవారం సంపుటి : 35 సంచిక : 49 పేజీలు : 12, వెల: ₹ 5


Dr. A.Swaroop Kumar Reddy, M.D.S.,
Professor - Department of Conservative Dentistry
Specialist - Cosmetic, Lasers & Implant Dentistry
ISO 9001-2008
CARE
SUPER SPECIALITY
DENTAL HOSPITAL
16-1/72, Pogathota, Nellore -524 001, (A.P.)
Ph: 0861-2303300, 6555555
Reimbursement Facility For State Government, APSPDCL & SHAR Employees

# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి www.lawyerteluguweekly.com

## ఏపికి... బి.పి తెప్పిస్తున్న బీజేపీ





- ప్రధాని హోదాలో పచ్చి దగా!
- తల్లికి చేసే న్యాయం ఇదేనా?




- ఎన్నికల్లో వాడుకుని వదిలేశారు!
- వెంకయ్య పదేళ్ల హోదా ఏమైంది?

***ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజాప్రతినిధులకు చేతనైతే, వీలయితే 2014 ఎన్నికల్లో హైదరాబాద్‌లో నరేంద్ర మోడీ చేసిన ఎన్నికల ప్రచార ప్రసంగం సి.డిని మళ్ళీ ఆయనకు చూపించాలి. ఆ పని చేస్తే వాళ్లు సొంత రాష్ట్రానికి కొంతన్నా సాయం చేసినవాళ్లవుతారు. ఆనాటి ఎన్నికల సభలో మోడీ ప్రసంగంలో ఒక మాట మాత్రం ప్రజల చెవుల్లో కాదు, గుండెల్లోనూ మార్మోగుతుంది. ఆ మాటే.. "రాష్ట్ర విభజన పేరుతో కాంగ్రెస్‌పార్టీ తల్లిని చంపి బిడ్డను బయటకు తీసింది". తల్లి అంటే ఆంధ్రప్రదేశ్. బిడ్డ అంటే తెలంగాణ. తెలంగాణకు ప్రాణం పోసి ఆంధ్రా ప్రాణం తీసారని మోడీ అప్పుడే చెప్పాడు.***

అయితే ఆరోజుకు మోడీ ప్రధానమంత్రి అభ్యర్థి మాత్రమే. ఎన్నికల తర్వాత ప్రధాని అయ్యారు. ప్రధాని కావడంతోటే తల్లిలాంటిదని తన నోటితో చెప్పిన ఆంధ్రప్రదేశ్‌ను మరచిపోయారు. అందుకే ఆనాటి ఆయన ప్రసంగం సిడిని ఆయనకు చూపిస్తేనన్నా ఏపికి జరిగిన అన్యాయం ఆయనకు గుర్తుకు వస్తుందేమో నన్నది ఒక చిన్న ఆశ!

రాష్ట్ర విభజన పేరుతో ఆంధ్రప్రదేశ్‌కు కాంగ్రెస్‌పార్టీ చేసిన ద్రోహాన్ని, దుర్మార్గాన్ని ఈ రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మరచిపోలేరు. విభజన పేరుతో కాంగ్రెస్ చేసిన పాపానికి ప్రజలే శిక్ష వేశారు. రాష్ట్రంలో ఆ పార్టీని నామరూపాలు లేకుండా చేశారు. ఇప్పుడు కాంగ్రెస్‌ను గురించి ప్రజలు మరచిపోయారు. ఆ పార్టీని కూడా మరచిపోతున్నారు. అసలిప్పుడు పాయింట్ అంతా కేంద్రంలోని బీజేపీ చుట్టే తిరుగుతోంది. విభజన సమయంలో ఏపికి అన్యాయం చేస్తున్నారని అద్వానీ లాంటి పెద్దలు అసంతృప్తి చెందారు. నరేంద్ర మోడీ కాంగ్రెస్ దుర్నీతిని తీవ్రస్థాయిలో ఎండగట్టారు. ఇక ఆనాటి యూపిఏ ప్రభుత్వం ఏపికి 5 ఏళ్ల పాటు ప్రత్యేక హోదాను కల్పిస్తామంటే... కానేకాదు పదేళ్లుండాలంటూ రాజ్యసభలో బీజేపీ ఎంపీలు అరుణ్‌జైట్లీ, వెంకయ్యనాయుడులు పోరాడారు.

(మిగతా 11వ పేజీలో)



## చంద్రుడి రాజీధోరణితో...

## రాష్ట్రానికి నష్టం.. ప్రజలకు కష్టం!

**మన రాష్ట్రానికి పైనున్న కేంద్రప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయి. పైనున్న రాష్ట్రాలూ అన్యాయం చేస్తున్నాయి. రాష్ట్రానికి వివిధ రూపాలలో అన్యాయం జరుగుతున్నా ఇదేమని ప్రశ్నించలేని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మౌనం వల్లే ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర నష్టం జరుగుతోంది.**

అడగనిదే అమ్మయినా అన్నం పెట్టదనే సామెత వుంది. బెదిరించే వాడికే భగవంతుడు వరమిస్తాడన్న నాటు సామెత ఇంకోటి వుంది. కేంద్రం కూడా అంతే! దబాయించి అడిగే కేసీఆర్, జయలలిత, మమతా బెనర్జీ లాంటి వాళ్లు కేంద్రంతో పనులు చేయించుకుంటున్నారు. చంద్రబాబు కేంద్రాన్ని దబాయించే పరిస్థితుల్లో లేడు. అంత దూరం వస్తే వాళ్లు ఆయనను బయటకు పొమ్మనేటట్లున్నారు. ఏపికి ప్రత్యేకహోదా ఇచ్చేది లేదని కేంద్రం ఖరాఖండీగా చెప్పాక కూడా చంద్రబాబులో ఆ రోషం రావడం లేదు. కేంద్రంతో ఘర్షణకైనా సిద్ధం కావడం లేదు. ముఖ్యమంత్రిగా ప్రత్యేకహోదా కోసం ఆయన చిత్తశుద్ధితో చేసిన ప్రయత్నమే లేదు. రాష్ట్రాభివృద్ధికి ప్రత్యేక హోదా సంజీవని ఏం కాదు అని ఆయన అన్నప్పుడే హోదా ఆశలకు గండి పడింది. ప్రత్యేకహోదా కంటే చంద్రబాబు ప్రత్యేక ప్యాకేజీకే మొగ్గు చూపినప్పుడు కేంద్రంలో మనం చులకనై పోయాము. ప్రత్యేకహోదా కోసం చంద్రబాబు గట్టిగా పోరాడడం గాని, అఖిలపక్ష నాయకులను కలుపుకుని ఢిల్లీకి పోయి కేంద్రంపై ఒత్తిడి పెంచడం కాని చేయలేదు. ప్రత్యేకహోదా ఇవ్వకపోయినా మాకొచ్చిన ఇబ్బందేం లేదు అన్నట్లుగా వ్యవహరించడంతో, కేంద్రం కూడా అదే రీతిలో మొండిచేయి చూపింది.

చంద్రబాబు నిర్వాకంతో రాష్ట్రానికి మరో ముప్పు వచ్చి పడింది. కృష్ణా, గోదావరి, పెన్నా నదులు రాష్ట్ర రైతాంగానికి ప్రధాన జల వనరులు. మనకు ఎగువనున్న కర్నాటక, మహారాష్ట్రలలో పుట్టే ఈ నదులు ఆంధ్రప్రదేశ్‌లో బంగాళాఖాతంలో కలుస్తుంటాయి. ఇప్పటికే కృష్ణా, గోదావరి నదులపై అక్రమ ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో కర్నాటక, మహారాష్ట్రలతో మనకు వివాదాలున్నాయి.

(మిగతా 11వ పేజీలో)

## తెలంగాణలో...



## తెలుగు పార్టీలు క్లోజ్

**చం**ద్రబాబు... జగన్... ఇద్దరు కూడా ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణలోనూ తమ పార్టీల జెండాలు రెపరెపలాడించాలనుకున్నారు. తెలంగాణ రాజకీయాలలోనూ కీలకంగా ఉండాలనుకున్నారు. వీరి ఆలోచనకు ప్రధాన కారణం హైదరాబాద్. ఈ నగరంలో ముస్లింల తర్వాత సీమాంధ్ర సెటిలర్స్‌దే ఆధిపత్యం. వ్యాపారం కూడా ఎక్కువ. సగం తెలంగాణ హైద్రాబాదే ఉంటుంది. కాబట్టి హైదరాబాద్‌లో పట్టు కలిగి ఉండడమంటే తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలోనూ ప్రాధాన్యత కలిగి ఉండడమే.

అందుకే చంద్రబాబు విభజన తర్వాత రెండు కళ్ల సిద్ధాంతాన్ని కనిపెట్టి తెలంగాణలో తిష్ట వేసుకుని కూర్చోవాలనుకున్నాడు. లోకేష్‌కు తెలంగాణ బాధ్యతలు అప్పగించి

(మిగతా 11వ పేజీలో)

అత్యాధునిక కాటరాక్ట్ ఆపరేషన్ కి సరికొత్త నిర్వచనం - లేజర్ కాటరాక్ట్ సర్జరీ

గత 20 సంవత్సరాలుగా నాణ్యత, ఆధునీకతతో గల కంటి వైద్యమే ధ్యేయంగా, Dr. P.L. రావు గారి సారధ్యంలో నిర్విరామ సేవలు అందిస్తున్న మన మాడరన్ 'ఐ' హాస్పిటల్ & రీసెర్చ్ సెంటర్ నందు ఆంధ్రప్రదేశ్ లోనే మొట్ట మొదటి సారిగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన Abbott వారి CATALYS లేజర్ సిస్టం ద్వారా లేజర్ కాటరాక్ట్ సర్జరీ.




సరికొత్త CATALYS లేజర్ మెషిన్ తో
Dr. O. గోపాలకృష్ణ గారు

MODERN EYE HOSPITAL
A MISSION FOR VISION
మాడరన్ 'ఐ' హాస్పిటల్ & రీసెర్చ్ సెంటర్
16-11-101, వెంకటరమణ హోటల్ పక్కవీధి, పొగతోట, నెల్లూరు
ఫోన్ - 0861- 2324868, 2306015 | www.moderneye.in
NABH
1st Exclusive Eye Hospital in Andhra Pradesh

# మూగ జీవాల మృత్యు ఘోష



నోరులేని మూగజీవాల మృత్యుఘోషను పట్టించుకునే వారు లేరు. ఒకప్పుడు పచ్చదనంతో కళకళలాడే అడవులు, కొండలు కళావిహీనంగా మారాయి. గతంలో ఎన్నడూ లేనంత ఉష్ణోగ్రతలు ఈ యేడాది జిల్లాలో రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. అడవిని నమ్ముకుని జీవనం సాగించే జంతువులు, పక్షులు, మూగజీవాలు ఎండ దెబ్బకు విలవిల్లాడుతూ జనారణ్యంలోకి వస్తూ మృత్యుకౌగిలికి చేరుకుంటున్నాయి. నెల్లూరుజిల్లాలో 2.80లక్షల హెక్టార్ల అటవీ ప్రాంతం వుంది. ఉదయగిరి, ఆత్మకూరు, నెల్లూరు, వెంకటగిరి, కావలి రేంజ్‌ల పరిధిలో ఇది విస్తరించి వుంది. ఈ అడవుల్లో వేలాది జింకలు, పక్షులు, ఇతర అటవీ జంతువులు జీవనం సాగిస్తున్నాయి. ఇవే కాకుండా జిల్లాలోని పెంచలకోన, ఉదయగిరి కొండల్లో చిరుతలు, దుప్పిలు, చుక్కల జింకలు, అడవిపందులు, నక్కలు, అడవిదున్నలు, ఆవులు, కుందేళ్లు, ఎలుగుబంట్లు, కోతులు, నెమళ్లు తదితర జంతువు లున్నాయి. ఈ యేడాది రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు ఎక్కువ కావడంతో అటవీ ప్రాంతంలో చుక్కనీరు దొరకడం లేదు. దప్పిక తీర్చుకునేందుకు పెద్దసంఖ్యలో జింకలు, కోతులు ఇతర జంతువులు జనావాసాల్లోకి వచ్చి మృత్యువాత పడుతున్నాయి. అధికారులు స్పందించి అటవీ జంతువుల కోసం నీటితొట్టెలు, కుండలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

## మాడరన్ ఐ హాస్పిటల్‌కు
# ఎన్ఏబిహెచ్ గుర్తింపు



నెల్లూరు పొగతోటలోని మాడరన్ ఐ హాస్పిటల్‌కు నేషనల్ అక్రిడిటేషన్ బోర్డు ఆఫ్ హాస్పిటల్స్ అండ్ హెల్త్ కేర్ ప్రొవిడర్స్ గుర్తింపు లభించిందని ప్రముఖ కంటి వైద్య నిపుణులు పి.ఎల్.రావు తెలిపారు. ఇటీవల నెల్లూరు పొగతోటలోని మాడరన్ రెటినా సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపిలో ఎన్ఏబిహెచ్ అక్రిడిటేషన్ పొందిన మొట్టమొదటి కంటి వైద్యశాల తమదే నన్నారు. నేత్ర చికిత్స రంగంలో గత 20 ఏళ్లుగా నిర్దిష్టమైన ప్రమాణాలతో సేవ లందిస్తున్నామన్నారు. అనుభవజ్ఞులైన డాక్టర్ భారతి, డాక్టర్ ఓ.గోపాలకృష్ణ సహచర బృందం వారు అత్యున్నత అంత ర్జాతీయ ప్రమాణాలను అందుకోవాలని నిరంతరం ప్రయత్నాలతో తమ హాస్పిటల్ నేత్ర చికిత్స రంగంలో ఒక భిన్నమైన శ్రేణి సంస్థగా ప్రజల్లో గుర్తింపు పొందింద న్నారు. తమ హాస్పిటల్‌కు గుర్తింపు రావడం గర్వంగా ఉందని, ఈ గుర్తింపు సాధించడంలో వైద్యులు, సిబ్బంది కృషి, సమర్థవంతంగా సమన్వయకర్తగా వ్యవహ రించిన వి.సతీష్‌చంద్ర అభినందనీయు లన్నారు. సహకారం అందించిన ఎస్.పర మేశ్వరన్, డాక్టర్ శరత్‌బాబు, డాక్టర్ గీత, సుందర్ అయ్యర్, విజయరాఘవన్, ద్వారకానాథ్‌లకు ఆయన అభినందనలు తెలిపారు. డాక్టర్ గోపాలకృష్ణ మాట్లా డుతూ ఈమధ్యనే తమ హాస్పిటల్‌లో కాటరాక్ట్ శస్త్ర చికిత్సను అత్యంత ఆధునిక పద్ధతిలో చేయడానికి క్యాటలస్ ప్రిసిషయన్ లేజర్ సిస్టంను విదేశాల నుండి దిగుమతి చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సమా వేశంలో డాక్టర్ హెచ్.భారతి, డాక్టర్ గీత, ఎస్.పరమేశ్వరం, సుందర్ అయ్యర్, డాక్టర్ శరత్‌బాబు, డాక్టర్ విజయరాఘవన్, సతీష్‌చంద్ర, రఘురాం పాల్గొన్నారు.

# అవయవదాత పిల్లలకు ఆర్థిక సహాయం




ఈ యేడాది జనవరి నెలలో ఆటో ప్రమాదంలో నెల్లూరుజిల్లా సంగంకు చెందిన సుభాషిణి బ్రెయిన్ డెడ్‌కు గురవడంతో ఆమె భర్త చిన్నా, కుటుంబసభ్యులు స్పందించి అవయవదానం చేశారు. ఆమెకు ఆరేళ్ళ పాప, నాలుగేళ్ళ బాబులకు ఆస్ట్రేలియాలోని గుప్తదాతల సహకారంతో శరీర, అవయవదాతల సంఘం ఆధ్వర్యంలో రూ.50వేలును ఆదివారం జరిగిన 2కె రన్‌లో జిల్లా కలెక్టర్ ఎం.జానకి, జిల్లా ఎస్పీ విశాల్‌గున్ని, నారాయణ వైద్యకళాశాల డైరెక్టర్ జి.సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపల్ నాగిరెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డా॥ ప్రవీణ్‌కుమార్, విజిఎం భాస్కరరెడ్డి, వి.పట్టాభి, శరీర అవయవదాతల సంఘం సభ్యులు బయ్యా ప్రసాద్ పాల్గొన్నారు.

సింహపురి సమాచారం

# బుచ్చిలో శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి కళ్యాణం

బుచ్చిరెడ్డిపాళెంలోని రామకృష్ణానగర్‌లో వున్న శ్రీదేవీ భూదేవీ సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం స్వామివారికి వైభవంగా కళ్యాణోత్సవం జరిగింది. ఎంతో భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ వేడుకలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించి తరించారు. మంగళవాయిద్యాల మధ్య, వేద మంత్రోచ్ఛరణల మధ్య సంప్రదాయబద్ధంగా స్వామివారి కళ్యాణోత్సవం అద్భుతంగా నేత్రపర్వంగా సాగింది. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా స్వామివారి సేవకులైన 30 మందికి వెండి డాలర్లను బహుకరించారు. మాటేటి రత్నప్రసాద్‌స్వామి పర్యవేక్షణలో స్వామివార్లకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు కేతరాజు కేశవయ్య, బాలసుబ్బారావు, మెట్టదొడ్ల పెంచలయ్య, అందె వేంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు. నెల్లూరులోని మురళీకృష్ణ హోటల్స్ ఎం.డి వీరిశెట్టి హజరత్‌బాబు ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తులందరికీ లడ్డూ ప్రసాదాన్ని పంపిణీ చేశారు. స్వామివారి కళ్యాణం సందర్భంగా శ్రవణా నక్షత్రం రోజున ప్రతి నెలా వెయ్యి లడ్డూలను శ్రీవారి ప్రసాదంగా భక్తులకు అందజేయాలని కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా వీరిశెట్టి హజరత్‌బాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నలుబోలు బలరామయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడే..
# నాగజెముడు.. కలబంద





- 'నీరు-చెట్టు'లో కూడా ఈ మొక్కలను పెంచాలి
- ప్రఖ్యాత శాస్త్రవేత్త డా.ఎ. జగదీష్ సూచన



పర్యావరణ పరిరక్షణకు నాగ జెముడు, కలబంద మొక్కలు ఎంతగానో దోహదం చేస్తాయని, ప్రభుత్వం చేపట్టే 'నీరు-చెట్టు' కార్యక్రమంలోనూ, అదే విధంగా ప్రతి ఇంటిలోనూ, ఖాళీ భూము ల్లోనూ విస్తారంగా ఈ మొక్కలను పెంచడం ద్వారా ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవచ్చని ప్రఖ్యాత శాస్త్రవేత్త, నాయుడమ్మ సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆల్టర్నేటివ్స్ డైరెక్టర్ డా. ఎ. జగదీష్ తెలిపారు. ఈ మొక్కల విశిష్టతను ఆయన వివరిస్తూ, పర్యావరణాన్ని కాపాడడానికి ఇవెంతో ఉపయోగపడతాయని, అందు వల్లనే పూర్వకాలంలోనూ మన పూర్వీ కులు ఇళ్ళ ముందు నాగజెముడు, కల బంద మొక్కలను వేలాడదీసేవారని, ఇందులో నమ్మకమే కాక శాస్త్రీయ విజ్ఞానం కూడా దాగి వుందని పేర్కొ న్నారు. కార్బన్‌డైఆక్సైడును ప్రకృతిలోని నీటి ఆవిరిని తగ్గించేందుకు ఈ మొక్కలు ఎంతో ఉపకరిస్తాయని ఆయన తెలిపారు. ఇటీవల కాలంలో మండుటెండలు మరీ భగ్గుమంటున్నాయని, అధిక ఉష్ణోగ్రతలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయని, మాన వుడు ప్రకృతిని కాపాడుకోలేకపోవడం వల్లనే ఇలాంటి ఇబ్బందులు వాటిల్లు తున్నాయని ఆయన వివరించారు. పచ్చదనం వల్ల ప్రకృతిని పరిరక్షించు కుంటూ, సమతుల్యతను కాపాడుకోవ చ్చని, అశోకచక్రవర్తి కాలం నుంచి కూడా మొక్కల పెంపకానికి ఎంతో ప్రాతినిధ్యం ఇచ్చేవారనే విషయం అందరికీ తెలిసిం దేనని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇటీవలి కాలంలో మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇస్తోం దని, నీరు-చెట్టు కార్యక్రమం కూడా అమలు చేస్తోందని ఆయన అంటూ, ఈ కార్యక్రమంలో మొక్కలను నాటుతున్నారే కానీ, వాటి సంరక్షణను మాత్రం అంతగా పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నీరు-చెట్టు కార్యక్రమంలో భాగంగా ప్రకృతిని కాపాడే నాగజెముడు, కలబంద మొక్కల పెంపకాన్ని చేపట్టడం వల్ల పర్యావరణ పరిరక్షణకు ఎంతో ఉపయోగంగా వుంటుందని ఆయన సూచించారు. ప్రకృతిలో కార్బన్‌డైఆక్సైడ్, వాతావరణ నీటి ఆవిరి పెరిగితే అధిక ఉష్ణోగ్రతలు వస్తాయని శాస్త్రవేత్తలు కనుగొన్నారని, ఆ మేరకు కార్బన్‌డై ఆక్సైడ్‌ను, ప్రకృతిలోని నీటి ఆవిరిని తగ్గించేందుకు ప్రకృతి సిద్ధమైన నాగ జెముడు, కలబంద మొక్కలు (వీటిని కామ్ ప్లాంట్స్ అంటారు) ఎంతో ఉపక రిస్తాయని ఆయన వివరించారు. ఈ మొక్కల లోపల స్టొమాటా రాత్రివేళల్లో విచ్చుకుని కార్బన్‌డైఆక్సైడ్‌ను గ్రహించి, పగలు ముడుచుకుని కిరణజన్య సంయోగ క్రియకు తోడ్పడుతాయన్నారు. ఈ మొక్కలు తక్కువ వర్షపాతంలో కూడా పెరుగు తాయని, అంతేకాక వాటిని కత్తిరించినా మళ్ళీ పెరుగుతాయని, వీటిని ఇళ్ళలోనూ కుండీల్లో బాగా పెంచవచ్చని ఆయన సూచించారు. కలబంద నుంచి నార తీస్తారని, ఫిలిప్పైన్స్ దేశంలో డిప్రె పేరుతో ఈ నారతో వస్త్రాలు కూడా నేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ వస్త్రాలకు నీరు అంటదని ఆయన వివరించారు. కలబందలో సెల్యులోజ్, ఆల్కహాలు కలిసి వుండడంతో బయో గ్యాస్ ఉత్పత్తి చేస్తున్నారన్నారు. అదే విధంగా నాగజెముడు నుంచి బయో గ్యాస్‌తో పాటు పండ్లను, పండ్ల రసాన్ని తయారుచేసే ఇజ్రాయిల్ దేశం ఇతర దేశాలకు వాటిని ఎగుమతి కూడా చేస్తోం దన్నారు. మన దేశంలో ప్రకృతిసిద్ధంగా లభించే ఈ విశిష్టమైన నాగజెముడు, కలబంద మొక్కల విశిష్టతను గుర్తించి, దేశంలో విస్తారంగా వున్న ఖాళీ భూ ముల్లో ఈ మొక్కలను నాటడం ద్వారా ప్రకృతి పరిరక్షణకు ఎంతో దోహదం చేయవచ్చని ఆయన పేర్కొన్నారు. ఖాళీ భూములను ప్రభుత్వం నిరుద్యోగ యువ తకు కనీసం పది ఎకరాల వంతున లీజుకు ఇవ్వడం ద్వారా, ఆ భూముల్లో తక్కువ నీటితో పెరిగే పలు ప్రయోజనా లున్న నాగజెముడు, కలబంద మొక్కలను విస్తారంగా పెంచవచ్చని ఆయన సూచిం చారు. ఎక్కువ విస్తీర్ణంలో ఈ మొక్కలను పండించి బయోగ్యాస్, బయో ఫ్యూయల్, బయోచార్‌ను స్థానికంగానే ఉత్పత్తి చేసుకోవచ్చని, మెక్సికో దేశంలో ఇందులో అగ్రగామిగా వుందని ఆయన ఉదహ రించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఈ మొక్కల విశిష్టతను, పర్యావరణానికి ఎంతో ఉపయోగపడే వాటి తీరును గ్రహించి, ప్రజలకు వాటి పట్ల అవగా హన కల్పించి, ఈ మొక్కల పెంపకాన్ని విస్తారంగా చేసేందుకు తగు కృషి చేయడం వల్ల పర్యావరణ పరిరక్షణకు మరింతగా దోహదం చేయాలని ఆయన సూచిస్తున్నారు.

# టోల్‌ప్లాజా ఆపండి!

**- ఎమ్మెల్యే కోటంరెడ్డి**



నెల్లూరు రూరల్ కనుపర్తిపాడు జాతీయ రహదారి వద్ద టోల్‌ప్లాజా ఏర్పాటుకు రహస్యంగా పనులు జరుగుతున్నాయని, టోల్‌ప్లాజా ఏర్పాటు చేస్తే నెల్లూరు నగరంలోకి భారీ వాహనాలు ప్రవేశించి ప్రమాదాలు జరిగే అవకాశముందని నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం నెల్లూరు దర్గామిట్టలోని తన కార్యాలయంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ రెండు నెలల క్రితం ఇదే ప్రాంతంలో టోల్‌గేటు ఏర్పాటుకు జాతీయ రహదారుల సంస్థ సిద్ధమైతే పోరాటం చేశామని, అదే సమయంలో టోల్‌గేట్ ఏర్పాటును రద్దు చేస్తున్నట్లు ప్రకటించారని గుర్తు చేశారు. మళ్ళీ అదే ప్రాంతంలో టోల్‌గేటు ఏర్పాటు చేసేందుకు గత నెల 29న టెండరు పిలిచారని, టోల్‌గేటు ఏర్పాటుకు అంతర్గతంగా పనులు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. టోల్‌ప్లాజా ఏర్పాటైతే నగరంలోని వాహనాల తాకిడి విపరీతంగా పెరుగుతుందని, ఇప్పటికైనా జిల్లా మంత్రి నారాయణ స్పందించి టోల్‌గేటు భారం నెల్లూరు నగరంపై పడకుండా చూడాలని, టోల్‌ప్లాజా ఏర్పాట్లను ఆపకపోతే పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. సమావేశంలో కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాసయాదవ్, బి.శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఇటీవల రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న ప్రముఖ గుండె వ్యాధి వైద్య నిపుణులు డా॥ గోపీచంద్ దంపతులను మే 1వ తేదీ హైదరాబాద్‌లోని పార్క్‌హయత్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో సత్కరిస్తున్న రాజ్యసభ సభ్యులు టి.సుబ్బరామిరెడ్డి, పక్కన కావూరు సాంబశివరావు

# మాగుంట లే అవుట్ డ్రైనేజీకి శంకుస్థాపన



మాగుంట లే అవుట్ అంటే నెల్లూరు జూబ్లీ హిల్స్ అని పేరు. ఇక్కడ అంకణం స్థలం 3 లక్షల నుండి 13 లక్షల దాకా వుంది. కాని రోడ్లు, డ్రైన్లు, నీళ్లు సక్రమంగా వుండవు. బలిసిన పందులు, ముదురు దోమలు బలంగా వుంటాయి. ఈ లేఅవుట్ మెయిన్‌రోడ్డుకు ఇంతవరకు డ్రైనేజీయే లేదు. నవంబర్‌లో వచ్చిన వర్షాలకు ఈ రోడ్డు మునిగిపోయింది. చాలాకాలానికి మాగుంట లే అవుట్ మెయిన్‌రోడ్డు డ్రైనేజీ ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయి. 20వ డివిజన్ కార్పొరేటర్ దాసరి రాజేష్ ఈ నిధుల మంజూరుకు కృషి చేసి, ఈ నెల 3వ తేదీన హోటల్ సెలబ్రేషన్స్ వద్ద డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన కూడా చేయించారు. నెల్లూరు మేయర్ అబ్దుల్ అజీజ్, మాజీమంత్రి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, మాజీఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, విజయ డెయిరీ ఛైర్మెన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, తెలుగుదేశం జిల్లా ఉపాధ్యక్షులు ఆనం జయకుమార్‌రెడ్డి, కార్పొరేటర్లు, ఎం.వెంకటేశ్వర్లు, రాజానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మూర్ఛ వ్యాధిని నయం చేసిన సింహపురి వైద్యులు



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ప్రసన్న

నెల్లూరు సింహపురి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పి.కళ్యాణి(23) అనే యువతికి పుట్టుకతో వున్న సమమస్యను సరిచేసి పూర్తి ఆరోగ్యవంతురాలిగా చేసిన ఘనత సింహపురి వైద్యులకే దక్కింది. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో న్యూరోసర్జన్ డాక్టర్ వెంకటేశ్వర ప్రసన్న మాట్లాడుతూ నెల్లూరుజిల్లా చేజర్ల మండలం ఏటూరివారి కండ్రిగకు చెందిన కళ్యాణికి పుట్టుకతో మెదడులో సమస్య ఉండిందని, అవి గాలి బుడగలులాగా ఉండేవని, అవి అప్పుడప్పుడు పగిలేవని, దానివల్ల ఆమెకు ఫిట్స్ వచ్చేవన్నారు. ఆ బుడగలు అసాధారణంగా ఉండడంతో వాటిని తాము సరిచేసామని, ఇకపై ఆమెకు ఫిట్స్ వచ్చే అవకాశం పూర్తిగా లేదన్నారు. ఆమెకు ఎన్‌టిఆర్ వైద్యపథకం ద్వారా పూర్తి ఉచితంగా చికిత్స చేసామన్నారు. న్యూరో ఫిజిషియన్ డాక్టర్ దీక్షాంతి నారాయణ్ మాట్లాడుతూ ఫిట్స్, ఎపిలెప్సీ వల్ల అపస్మారక స్థితిలోకి వెళ్ళిపోవడం మనం చూస్తుంటామని, అయితే సరైన వైద్యుడ్ని కలిసి రోగ నిర్ధారణ చేసి మందులు వాడితే పూర్తిగా తగ్గుతుందన్నారు. మూర్ఛవ్యాధి పూర్తిగా నయం చేయదగినదని, దానికి సరైన చికిత్స అందిస్తే రోగి అందరిలాగే జీవించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో రోగి పి.కళ్యాణి, ఆమె తల్లి కృష్ణవేణి పాల్గొన్నారు.




# 'ప్రభా'తం

అయినా...ఇంత అన్యాయమా?..అన్నపూర్ణగా ఎందరికో అన్నంపెట్టిన ఆంధ్ర విభజన శాపంతో కష్టాల ఊబిలో కూరుకుపోయి విలవిలలాడుతుంటే, ఆస్తులన్నీ అటు వైపుకు, అప్పులు మాత్రం ఇటువైపుకు వచ్చి ఆంధ్ర గోడుగోడుమంటుంటే, కనీసం ప్రత్యేక హోదా ఇచ్చి, కాసిన్ని రాయితీలు, కొన్ని నిధులు ఇచ్చి మళ్ళీ ఆంధ్రను కష్టాలనుంచి గట్టెక్కించి ఆదుకోవాల్సినవారే.. రోజుకో మాట మాట్లాడుతూ.. నెలల తరబడి కాలయాపన చేసేయడం న్యాయమా?. విభజన సమయంలో నేతలు ఇచ్చిన హామీలు రాష్ట్రంలోనో, దేశవ్యాప్తంగానో కాదు, ప్రపంచవ్యాప్తంగా కూడా బాగా ప్రచారంలోకి వచ్చాయి. విభజన సమయంలో, రాష్ట్రానికి అయిదేళ్ళు కాదు, పదేళ్ళు ప్రత్యేక హోదా ఇవ్వాలని రాష్ట్రం తరఫున గట్టిగా వాదించి ప్రజల ప్రశంసలందుకున్న నాయకుల మాటలు ఎప్పటికీ మరచిపోలేనివి. రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని తాము అధికారంలోకి వస్తే తప్పకుండా చక్కదిద్దుతామని ఇచ్చిన హామీలు ప్రజల మనోఫలకాలపై నుంచి చెరిగిపోయే ప్రశ్నే లేదు. ఎందుకంటే, జరిగిన అన్యాయం ఎటూ జరిగింది.. ప్రభుత్వాలు మారాయి కనుక, ఇక ఆ అన్యాయాన్ని చక్కదిద్దే అవకాశం ఇప్పుడు వుంది అనే భరోసా ప్రజలకు కలిగింది. ఆ ఆశతోనే ప్రజలింకా నిరీక్షిస్తున్నారు. ఈ దశలో అన్యాయాన్ని చక్కదిద్దక, అసలు ఆ ప్రస్తావనే ఒక పెద్ద సమస్యగా అటు రాజకీయ రంగంలోనూ, ఇటు ప్రజా బాహుళ్యంలోనూ చర్చనీయాంశం కావడమే దురదృష్టకరం. తాజాగా కేంద్రమంత్రి హెచ్‌పి చౌదరి.. ఏపికి తగినంత ఆర్థికసాయం చేస్తున్నందున ప్రత్యేక హోదా ఇవ్వాల్సిన అవసరం లేదని చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ప్రజలను మరింత మనస్తాపానికి గురిచేస్తున్నాయి. ఇటు రాజకీయరంగంలోనూ ఈ వ్యాఖ్యల సెగలు భగ భగలుగా మారుతున్నాయి. ఈ వ్యాఖ్యలకు రాష్ట్ర ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందిస్తూ, కేంద్రమంత్రి అలాంటి వ్యాఖ్యలు చేయడం అన్యాయమని, విభజన చట్టంలో పేర్కొన్న అన్ని అంశాలను అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు కూడా. అంతేకాదు, రాష్ట్రాన్ని ఆదుకునేందుకు తొలుత బుందేల్‌ఖండ్ ప్యాకేజీ ఇస్తామన్న కేంద్రం హామీని, ఏపికి ప్రత్యేక హోదా ఇవ్వాలని విభజన సమయంలో బిజెపి ఎంపిగా వున్న కేంద్రమంత్రి వెంకయ్యనాయుడు డిమాండ్ చేశారని కూడా ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తుచేయడం సందర్భోచితం. అయినా, విభజన చట్టంలో అసలు ప్రత్యేక హోదా ప్రస్తావనే లేదని, కనుక తామేమీ చేయలేమని ఇప్పుడు నేతలు మాటలు మార్చడం భావ్యమా?..విభజన చట్టం తెచ్చిన రోజునే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక హోదా అంశాన్ని చట్టంలో చేర్చకుండా తన మాయోపాయాన్ని ప్రదర్శించడం అందరికీ తెలిసిందే. అప్పుడు జరిగిన ఆ అన్యాయం నుంచి, అష్టకష్టాల నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కిస్తారనే ప్రజలు భావిస్తున్నారు కానీ, తీరా ఆ నేతలు రోజుకో రకం ప్రకటనలు చేయడం విడ్డూరం.

కష్టాల్లో వున్న రాష్ట్రాన్ని ఆదుకోకుండా దూరం నుంచి రాళ్ళేసినట్లు ఇలాంటి నిరాదరణ మాటలు ప్రజలను మరింతగా నిరాశా నిస్పృహలకు గురిచేస్తున్నాయి. అయినా, నిండా మునిగిన వారికి చలేముంది అన్నట్లుగా తయారవుతోంది ఇప్పుడు స్వర్ణాంధ్రప్రదేశ్ పరిస్థితి. పేరుకే స్వర్ణాంధ్ర.. లోపలంతా కాకిబంగారమే అన్నట్లుగా.. చెప్పుకుంటూపోతే.. కంటికి కడివెడు కష్టాలున్నాయి రాష్ట్రానికి. వేలకోట్ల భారీ లోటుబడ్జెట్‌తో రాష్ట్రం నిత్యం సతమతమవుతూనే వుంది. కేంద్రం ఇస్తామన్న సాయం అరకొరగానే వున్నా, నిధులు ఇస్తున్నాం కనుక ప్రత్యేక హోదా ఇవ్వాల్సిన అవసరం లేదని కేంద్రమంత్రి హెచ్‌పి చౌదరి చేసిన వ్యాఖ్యలు మరింత అన్యాయంగా వున్నాయి. వాస్తవానికి, రాష్ట్రంలోని నీటిపారుదల రంగం, వ్యవసాయం, విద్య, వైద్యం, పారిశ్రామిక, ఉపాధి వంటి ప్రాధాన్యతా రంగాల పరిస్థితి నిధుల లేమితో అస్తవ్యస్తంగానే వున్నాయి. పాలనకు ప్రధానమైన రాజధాని నిర్మాణం కూడా పూర్తి స్థాయిలో జరగనే లేదు. కేంద్రం నుంచి భారీగానే వస్తాయనుకున్న నిధులు వచ్చిందీ లేదు.. పెడతారనుకున్న ప్రాజెక్టులు పెట్టిందీ లేదు. సుమారు 16వేల కోట్లు లోటు బడ్జెట్ వుంటే, కేంద్రం నుంచి వచ్చిన నిధులు కేవలం 2800 కోట్లేనని ఒకవైపు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్తూనే వున్నారు. నిధుల కొరతతో రాష్ట్ర అభివృద్ధి పరిస్థితి అంతా అబందరగానే మిగిలింది. విభజనతో వచ్చిన అన్యాయాల వరద నేటికీ తగ్గలేదు. ఏ దుర్ముహూర్తాన విభజన జరిగిందో కానీ, నేటికీ ఆంధ్ర కష్టాలతో కన్నీరు పెడుతూనే వుంది. తగిలిన కాలికే మళ్ళీ దెబ్బతగులుతుందనే సామెతగా.. ఆంధ్రకు అన్యాయాల మీద అన్యాయాలు జరుగుతూనే వున్నాయి. చివరికి ప్రత్యేక హోదా అనే మాటే కూడా ఇప్పుడు కొందరికి ఒక రాజకీయ అంశమే అవుతోందే తప్ప, రాష్ట్రాన్ని ఆపదల నుంచి గట్టెక్కించే మానవతా నైజాన్ని మాత్రం ఆ నాయకులు చాటుకోవడం లేదు. ఢిల్లీ వెళ్ళినప్పుడల్లా ప్రత్యేక హోదా విషయం గుర్తుచేస్తూనే వున్నామని ముఖ్యమంత్రి చెప్తుంటే, అదంతా ఉత్తుత్తిదేనని..ఒక పథకం ప్రకారం ముఖ్యమంత్రే ఆ విషయాన్ని నీరుగారుస్తున్నారని ప్రతిపక్షనేత విమర్శిస్తుంటే..అసలు ప్రత్యేక హోదా ఇవ్వాల్సిన అవసరమే లేదన్నట్లుగా కొందరు వ్యాఖ్యలు చేస్తుంటే అంతా అయోమయంగానే వుంది. అయితే, కాంగ్రెస్‌లాగా బిజెపి వ్యవహరించదని ప్రజలు మాత్రం గట్టి విశ్వాసంతో వున్నారు. ఎవరెన్ని రకాల ప్రకటనలు చేసినప్పటికీ..రాష్ట్రాల బాధలు బాగా తెలిసిన మహోన్నత నేత.. ప్రధాని నరేంద్రమోడీ ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయాన్ని తప్పకుండా సరిదిద్దుతారనే ఆశ ప్రజల్లో బలంగా వుంది. ఆ గట్టి నమ్మకమే రాష్ట్రాన్ని గట్టెక్కిస్తుందని ఆశించవచ్చు. ప్రధాని నరేంద్రమోడీ ఈ పరిస్థితులన్నిటినీ పరిశీలించి, రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించడంతోపాటు, అప్పుల ఊబినుంచి గట్టెక్కేందుకు అవసరమైన నిధులిచ్చి రాష్ట్రాన్ని అన్నివిధాలా ఆదుకుంటారని ఆశిద్దాం!...




## కరగని కేంద్ర హృదయం

రాష్ట్రానికి అవసరమైన నిధులు ఇస్తున్నాం కనుక ప్రత్యేకించి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిన అవసరం లేదంటూ ఇటీవల ఓ కేంద్రమంత్రి చేసిన వ్యాఖ్యలు మరింత అన్యాయంగా వున్నాయి. అసలే, రాష్ట్రం అప్పుల సుడిగుండంలో వుంది. నిధులు లేక నీరసపడుతోంది. ప్రగతి అంతంతమాత్రంగానే వుంది. ఈ దశలో కష్టాల్లో వున్న రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇచ్చి, రాయితీలు..అవసరమైన నిధులిచ్చి ఆదుకోవాల్సిందిపోయి, అసలు ప్రత్యేక హోదా ఇవ్వాల్సిన అవసరం లేదనడం మరీ అన్యాయం.

# అవయవదానంతో ప్రాణదానం



2కె రన్‌లో పాల్గొన్న జిల్లా ఎస్పీ విశాల్ గున్నీ, కలెక్టర్ ఎం.జానకి

ప్రాణాపాయ స్థితిలో వున్నవారికి అవయవదానం చేస్తే వారికి పునర్జన్మ ఇచ్చినట్లేనని, అవయవదానం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎం.జానకి అన్నారు. ఆదివారం నెల్లూరులోని విఆర్‌సి మైదానంలో, నారాయణ వైద్యకళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 2కె రన్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బ్రెయిన్ డెడ్ అయి చనిపోతున్న వారి అవయవాలను ప్రాణాపాయస్థితిలో వున్నవారికి దానం చేసి వారికి పునర్జన్మను ప్రసాదించాలని కోరారు. జిల్లా ఎస్పీ విశాల్ గున్నీ మాట్లాడుతూ, ప్రాణాపాయ స్థితిలో వున్న వారికి తిరిగి ప్రాణం పోసే అవయవదానం ఎంతో విశిష్టమైనదని, ఈ కార్యక్రమం పట్ల ప్రజలకు మరింతగా అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా విఆర్‌సి మైదానం నుంచి గాంధీ బొమ్మ కూడలి మీదుగా, ఏసి బొమ్మ కూడలి, ఎన్‌టిఆర్ విగ్రహం కూడలి, కనకమహల్ సెంటర్ తదితర ప్రాంతాల నుంచి గాంధీబొమ్మ కూడలి వరకు 2 కె రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణ వైద్యకళాశాల డైరెక్టర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపాల్ డాక్టర్ వి. రామనాథరెడ్డి, ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ ప్రవీణ్‌కుమార్, పట్టాభిరామిరెడ్డి, నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు.

# కార్మికులకు అండగా సెంట్రల్ బోర్డ్ ఫర్ వర్కర్స్ ఎడ్యుకేషన్




వాత్సల్యలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కె.లక్ష్మారెడ్డి

దేశంలోని కార్మికులకు వారి కుటుంబసభ్యులకు విద్య, ఇతర చట్టాలపై అవగాహన కల్పించేందుకు న్యూఢిల్లీ సెంట్రల్ బోర్డ్ ఫర్ వర్కర్స్ ఎడ్యుకేషన్ కృషి చేస్తుందని సంస్థ ఛైర్మెన్ కె.లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం నెల్లూరులోని వాత్సల్యలో జరిగిన కార్యక్రమంలో వివిధ అంశాలపై ఆయన మాట్లాడారు. 1958లో ఏర్పడిన తమ సంస్థ దేశ వ్యాప్తంగా అసంఘటిత కార్మికులకు ఉపాధి, ఇతర సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తోందన్నారు. సామాన్య ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఎన్‌డిఏ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేశప్రగతికి యువతే ప్రాధాన్యం అన్నారు. అనంతరం లక్ష్మారెడ్డిని సిహెచ్ వెంకటేశ్వరరెడ్డి, ఏపియుడబ్ల్యూజె రాష్ట్ర కార్యదర్శి ఏ.జయప్రకాష్ సన్మానించారు. కార్యక్రమంలో కార్మికసంఘ్ గౌరవాధ్యక్షులు ఆర్.ఉప్పలయ్య, వాత్సల్య ఆర్గనైజింగ్ సెక్రటరి జి.వి.సాంబశివరావు, శ్రీధర్‌రెడ్డి, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

# 22 నుంచి 'శుభప్రదం'

తిరుమల తిరుపతి దేవస్థానాలు, హిందూ ధర్మప్రచార పరిషత్, ధర్మప్రచార మండలి ఆధ్వర్యంలో ఈ నెల 22 నుంచి 'శుభప్రదం' కార్యక్రమం నిర్వహిస్తామని, ఈ సందర్భంగా విద్యార్థులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తామని ధర్మప్రచార పరిషత్ సమన్వయకర్త మల్లెల శ్రీహరి, ప్రచారమండలి అధ్యక్షుడు సివి సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. 22 నుంచి ఈ నెల 29 వరకు వారం రోజుల పాటు 8,9,10 తరగతులు విద్యార్థులకు శిక్షణ అందజేస్తామని, అర్హులైన విద్యార్థులు తమ ధరఖాస్తులను పంపాలని కోరారు. ఈ శిక్షణలో యోగాసనాలు, సూర్యనమస్కారాలు, సనాతన ధార్మిక విషయాలు, మానవీయ విలువలు, వ్యక్తిత్వ వికాస శిక్షణ వుంటుందన్నారు. విద్యార్థులకు ఈ శిక్షణతో పాటు ఉచిత వసతి, భోజన సదుపాయాలుంటాయని వారు పేర్కొన్నారు. బాలి కలకు శ్రీచైతన్య ఇంగ్లీష్‌మీడియం స్కూల్ (ధనలక్ష్మీపురం), బాలురకు విబిఆర్ ఉన్నత పాఠశాల (ధనలక్ష్మీపురం)లో శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విద్యార్థులు తమ ధరఖాస్తులను నెల్లూరు దర్గామిట్టలోని టిటిడి కళ్యాణమండపం ప్రాంగణంలోని ధర్మప్రచార పరిషత్ కార్యాలయంలో ఉచితంగా స్వీకరించి, వాటిని వివరాలతో పూర్తిచేసి అందజేయ వచ్చని వారు పేర్కొన్నారు.

## దేశద్రోహులకెందుకు ప్రాధాన్యత

భారతమాతను కించపరిచే వాళ్లను, ఉగ్రవాదులకు సంతాపసభలను నిర్వహించేవాళ్లను దేశద్రోహులుగా చూడండి, వారిని హీరోలుగా చూడొద్దు. వాళ్లను హీరోలుగా చూసేవాళ్లు కూడా దేశద్రోహులే! కన్నయ్యను వివిధ పార్టీల నాయకులు ఆయనేదో దేశోద్ధారక పనులు చేసాడన్నట్లు కలవడం చూస్తుంటే నీచంగా వుంది.

– పి. శ్యాంసన్, నెల్లూరు.




## సిగ్గుంటే రాజీనామా చేయండి

వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులుగా గెలిచి ఈరోజు తెలుగుదేశంలో చేరుతున్న ఎమ్మెల్యేలకు ఏ మాత్రం సిగ్గు, అభిమానమున్నా ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయాలి. తిరిగి ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలి. వారికున్న ఎమ్మెల్యే పదవులు వై.యస్. భిక్ష. ఆయన ఫోటో పెట్టుకునే గెలిచారు. ఒక పార్టీ ద్వారా గెలిచిన ఎమ్మెల్యేలు మరోపార్టీలో చేరాలంటే ఖచ్చితంగా తమ పదవులకు రాజీనామా చేసి వెళ్లాలనే చట్టం తేవాలి.

– కర్తం రూపేష్‌రెడ్డి, హైదరాబాద్.

## చంద్రబాబుకు సాటి రారు

దేశంలోని ముఖ్యమంత్రులలో చంద్రబాబునాయుడు లాంటి సమర్థుడు మరొకరుండరు. ఇప్పుడుంటే స్థితిలో మరొకరు ముఖ్యమంత్రి అయ్యుంటే ఉరేసుకునేవాళ్లు. ప్రతి క్లిష్ట సమస్యను ఆయన హేతుబద్ధంగా పరిష్కరిస్తుంటారు. కరువు, ఎండలు రాష్ట్రాన్ని ముంచెత్తిన తరుణంలో ఇంకుడుగుంటల యజ్ఞం ప్రారంభించారు. ఇంకుడుగుంటలపై అందరికీ శాస్త్రీయ అవగాహన కల్పించి, ఈ ప్రయోగాలను విజయవంతం చేయాలి.

– వాస్తు రామచంద్ర, నెల్లూరు.

# ద్వితీయ వర్ధంతి



జననం
09.09.1964

మరణం
06.05.2014

మా ఇంటి ఆశాదీపం

## జక్కా రామ్‌మోహన్‌రెడ్డి

పరమపదించి తే. 6.5.2016ది నాటికి రెండు సంవత్సరాలు గడుస్తాయి.

*వారి దివ్యస్మృతిలో...*

నానమ్మ : జక్కా కామేశ్వరమ్మ

నాన్న : జక్కా కోదండరామిరెడ్డి
మాజీ శాసనసభ్యులు

అమ్మ : జక్కా సులోచనమ్మ

భార్య : జక్కా వినుజరెడ్డి

కుమార్తె : జక్కా రిధిరెడ్డి

కుమారుడు : జక్కా మనవ్‌రెడ్డి

తమ్ముడు : జక్కా జనార్ధన్‌రెడ్డి

మరదలు : జక్కా స్మితరెడ్డి

తమ్ముని కుమారుడు : జక్కా కోదండ శ్రీవత్స

చెల్లెలు : పద్మజ

బావ : ఎ.బి.వి.రమణారెడ్డి

చెల్లెలి కుమార్తెలు : ప్రియదర్శిని వెంకట్, యామిని వెంకట్

**ద్వితీయ వర్ధంతి :** తే.6.5.2016ది శుక్రవారం హైదరాబాద్, జూబ్లీహిల్స్, యం.యల్.ఎ కాలనీలోని వారి స్వగృహమునందు జరుగును.

# నెల్లూరు కబుర్లు



## సెలవులో కలెక్టర్

జిల్లా కలెక్టర్ శ్రీమతి యం.జానకి ఈ నెల 7వ తేదీ వరకు సెలవు పెట్టారు. మెడనొప్పితో ఆమె బాధపడుతుండడంతో విశ్రాంతి కోసం సెలవు పెట్టినట్లు తెలిసింది. ఆమె వచ్చేవరకు జాయింట్ కలెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ ఇన్‌ఛార్జ్ కలెక్టర్‌గా వ్యవహరించనున్నారు.

## వాత్సల్యకి సాయాన్నందిస్తా!



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

వాత్సల్య అనాథాశ్రమానికి సంబంధించి ప్రతి కార్యక్రమానికి రాజకీయాల కతీతంగా తనవంతు సాయాన్ని అందిస్తానని నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. నెల్లూరు కొండాయపాళెం రోడ్డులోని దొడ్ల వరదారెడ్డి సంక్షేమ ప్రాంగణం జనహిత వాత్సల్య అనాథాశ్రమంలో గత నెల 30న సమ్మర్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ శుభకార్యాలకు పెట్టే ఖర్చులు కొంత తగ్గించి అనాథాశ్రమానికి వినియోగించాలని సూచించారు. వాత్సల్య అనాథాశ్రమ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరావు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఉండటం నెల్లూరు ప్రజలకు గర్వకారణమన్నారు. జనహిత వాత్సల్య గౌరవాధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, టిటిడి ధర్మ ప్రచార కమిటి కో-ఆర్డినేటర్ డాక్టర్ యం.శ్రీహరి, మీనాక్షి పవర్‌ప్లాంట్ జనరల్ మేనేజర్ కె.ఎం.రామ్, జైన్ సేవాసమితి కోశాధికారి జె.పి.జైన్, వైయస్సార్సీపీ నగరాధ్యక్షుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## క్రీడాకారులు ఉత్తమ శిక్షణతో రాణించాలి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జానకి

జిల్లాలోని క్రీడాకారులు ఉత్తమ శిక్షణతో రాణించి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి యం.జానకి ఆకాంక్షించారు. ఆదివారం నెల్లూరులోని ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలబాలికలను క్రీడల్లో ప్రోత్సహించేందుకు ఏసి స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పౌష్టికాహారాన్ని పంపిణీ చేయడాన్ని అభినందించారు. అసోసియేషన్ సభ్యుల సహకారంతో రోజూ సుమారు వెయ్యిమంది బాలబాలికలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేయనున్నామని ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసి స్టేడియం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేలూరు రంగారావు, స్వర్ణ రమేష్‌బాబు తదితరులు పాల్గొని మాట్లాడారు. తొలిరోజున బాలబాలికలకు కేక్, కోడిగ్రుడ్లు, ఔషధ శీతలపానీయాన్ని స్థానిక ప్రముఖులు వీరిశెట్టి హజరత్‌బాబు, పూండ్ల దయాకర్‌రెడ్డి, బెజవాడ సుందరరామిరెడ్డి సహకారంతో పంపిణీ చేశామన్నారు. అసోసియేషన్ కోశాధికారి పొన్నం రవిచంద్ర, బెజవాడ సుందరరామిరెడ్డి, నలుబోలు బలరామయ్య నాయుడు, రాఘవేంద్రశెట్టి, నరసింహారెడ్డి, ఓబుల్‌రెడ్డి, దశయ్య, షణ్ముగం, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం... శ్రీనివాసుని కళ్యాణం



తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మప్రచార మండలి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీవారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని నెల్లూరు దర్గామిట్ట టిటిడి కళ్యాణ మండపంలో ఏప్రిల్ 30న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవం కమనీయంగా జరిగింది. వేమిరెడ్డి సనత్‌కుమార్ రెడ్డి, టి.పోలిరెడ్డి, కందుల నరేంద్రబాబు దంపతులు, కృష్ణకుమారి, పెంచలమ్మ, డాక్టర్ భానుప్రకాష్ కళ్యాణానికి ఉభయకర్తలుగా వ్యవహరించారు. టిటిడి అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారుడు గుండాల గురవయ్య ఆలపించిన అన్నమాచార్య కీర్తనలు భక్తులను అలరించాయి. హిందూధర్మ ప్రచార పరిషత్తు జిల్లా కో-ఆర్డినేటర్ మల్లెల శ్రీహరి, హిందూధర్మ ప్రచార మండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### చండ ప్రచండ ఎండలు

## భయపెడుతున్న మే



రోజు రోజుకు ఎండలు ముదురుతున్నాయి. ఉదయం 11గంటలు దాటితే బయట తిరిగే పరిస్థితి లేదు. తెల్లారుజామున 5గంటలకే చీకటి లేకుండా పట్టపగలుగా వుంటుంది. 6గంటలకే సూర్యుడు నిప్పులు కక్కుతూ వస్తున్నాడు. ఇక ఎండకాలంలో జనానికి ఉండే సమస్యలు ఎలాగూ ఉన్నాయి. ఇప్పుడు అందరూ భయపడేది ఏప్రిల్ నెలలోనే ఎండలు ఇంత భయంకరంగా వుంటే ఇప్పుడు మే నెలలో పరిస్థితేంటని. రోహిణి కార్తె వస్తుంది. రోళ్లు పగిలే ఎండలు కాస్తుంటాయి. ఏప్రిల్‌లోనే ఎండలు 43డిగ్రీలు కాస్తే ఇక రోహిణికార్తెలో 45డిగ్రీలు దాటినా ఆశ్చర్యపోవాల్సిందేమీ లేదు. ఇప్పటి వరకు సాయంత్రమైతే చల్లటి గాలులు వస్తూ వాతావరణం కొంతన్నా చల్లబడుతుంది. రోహిణి కార్తె వచ్చిందంటే పగలు రాత్రి తేడా లేకుండా పట్టగాల్పులే!

## జగన్స్‌లో క్యాంపస్ ఎన్నికలు

జగన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం టెక్‌మహింద్ర ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలను నిర్వహించారు. వివిధ కళాశాలల నుంచి 300మంది విద్యార్థులు హాజరయ్యారు. మొదటగా జస్ట్ ఎమినిట్, రెండవ విడతగా మానవ వనరుల విభాగంలో నైపుణ్యం, మూడవ విడతలో హైదరాబాద్ నుంచి క్యాంపస్ ప్రతినిధుల ఫోన్ సంభాషణ నిర్వహించారు. కళాశాల అధినేత జగన్మోహన్‌రెడ్డి, ప్రిన్సిపల్ హరిప్రకాష్, ప్లేస్‌మెంట్ అధికారి విజయ్, వైస్‌ప్రిన్సిపల్ రాఘవమ్మ, మధు తదితరులు పాల్గొన్నారు.

## జగన్స్ విద్యార్థినుల ప్రతిభ

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం విడుదల చేసిన డిగ్రీ మొదటి సంవత్సర సెమిస్టర్ ఫలితాల్లో జగన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థినులు ప్రతిభ చాటారని కళాశాల కరస్పాండెంట్ మధుసూదనరెడ్డి తెలిపారు. నెల్లూరు రామలింగాపురంలోని జగన్స్ డిగ్రీ కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులను ఆదివారం అభినందించి అనంతరం మాట్లాడుతూ బిఎస్సీ విభాగంలో ఆసిఫా 9.13, పావని 9.1, బిసిఏ విభాగంలో ప్రియాంక 8.74, బీకాం విభాగంలో లక్ష్మీ లావణ్య 8.5 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారన్నారు.

## బ్రాహ్మణులకు పింఛన్‌లు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా 60సంవత్సరాలు పైబడిన వయస్సు కలిగి రూ.75వేలు లోపు సంవత్సరాదాయం గల బ్రాహ్మణ స్త్రీ, పురుషులు ఆన్‌లైన్‌లో జూన్ 30వ తేదీ లోగా అర్జీలు దాఖలు చేసుకోవాలని బ్రాహ్మణ మహాసభ గౌరవాధ్యక్షుడు రాళ్ళపల్లి రామసుబ్బారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి కశ్యప పథకం ద్వారా ప్రతి నెలా వెయ్యి రూపాయలు పింఛన్ మంజూరు చేయబడుతుందన్నారు.

## రచ్చకెక్కిన రేఖారాణి పెళ్లి



మొన్నటి వరకు నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పని చేసి ప్రస్తుతం శాప్ మేనేజింగ్ డైరెక్టర్‌గా వున్న రేఖారాణి ఇప్పుడు రచ్చల్లో మహిళగా మారారు. నెల్లూరు జేసీగా వున్నప్పుడు ఆమె తనదైన బ్రాండ్ చూపించారు. గూడూరు మండలంలోని పుట్టంరాజు కండ్రిక అనే గ్రామాన్ని మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ దత్తత తీసుకునేలా చేసి ఆయనను ఆ గ్రామానికి రప్పించిన ఘనత ఆమెదే! రేఖారాణి ఇటీవలే హైదరాబాద్‌లో విజయగోపాల్ అనే యువకుడిని వివాహం చేసుకున్నారు. ఆమె తల్లి అభ్యంతరం వ్యక్తం చేసినా లెక్క చేయకుండా కొంతమంది సన్నిహితుల సహకారంతో ఆమె తనకు పరిచయం వున్న గోపాల్‌ను పెళ్లి చేసుకున్నారు. అయితే గోపాల్ మొదటి భార్య పూజిత అతనిపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ పూజిత 'ఇద్దరు పెళ్లాల ముద్దుల పోలీస్' సినిమాలో రాజేంద్రప్రసాద్ పక్కన హీరోయిన్‌గా నటించింది. తన భర్త తనకు విడాకులివ్వకుండానే రెండో పెళ్లి చేసుకున్నాడని ఫిర్యాదు చేయడంతో ఈ ఎపిసోడ్ 'ఇద్దరు పెళ్లాల ముద్దుల మొగుడు' సినిమాలాగే మారింది.

## చలివేంద్రాలు ప్రారంభం





### మాగుంట శరత్‌చంద్రారెడ్డి యువజన సేవా సమితి ఆధ్వర్యంలో...

మాగుంట శరత్‌చంద్రారెడ్డి యువజన సేవా సమితి ఆధ్వర్యంలో గత నెల 30వ తేదీన నెల్లూరు పొదలకూరురోడ్డులోని పద్మావతి సెంటర్‌లో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాని, జార్జి, అశోక్ కమతం తదితరులు పాల్గొన్నారు.

### శివాజీ సెంటర్లో...

నెల్లూరు ట్రంకురోడ్డు, శివాజీ సెంటర్‌లో ఈ నెల 1వ తేదీ ఆదివారం ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని యూనియన్ డిఫెన్స్ మినిష్టర్ సెక్యూరిటి అడ్వైజర్ జి.సతీష్‌రెడ్డి ప్రారంభించారు.

## గీతామయిలో నవ్వుల దినోత్సవం



సత్కారాన్నందుకుంటున్న టివి ఆర్టిస్టు వెంకటేశ్వర్లు

ప్రపంచ నవ్వుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరు బాలాజీనగర్‌లోని గీతామయి వృద్ధాశ్రమంలో మురళీఆర్ట్స్ జోకింగ్ క్లబ్ ఆధ్వర్యంలో నవ్వుల పండుగను నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన చలనచిత్ర టివి ఆర్టిస్టు వెంకటేశ్వర్లును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మురళీఆర్ట్స్ జోకింగ్ క్లబ్ వ్యవస్థాపకుడు శింగంశెట్టి మురళీమోహన్‌రావు మాట్లాడుతూ నవ్వు నాలుగు విధాలా చేటు అన్న నానుడికి స్వస్తి పలికి నవ్వు అన్ని విధాలా ఆరోగ్యకరం అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుని నవ్వుకుంటూ జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అచ్యుతవాణి, కోదండరామయ్య, వృద్ధాశ్రమ నిర్వాహకులు తమ్మినేని పాండు, సరళ పాల్గొన్నారు.

## 'గీతా సుధాలహరి' గ్రంథావిష్కరణ



గీతా సుధాలహరి గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న ముఖ్యఅతిథులు

ప్రముఖ పద్యకవి అగస్త్యరెడ్డి వెంకురెడ్డి రచించిన 'గీతా సుధాలహరి'(పునర్ముద్రణ) గ్రంథావిష్కరణ నెల్లూరు టౌన్‌హాలులో గత నెల 30న జరిగింది. నరశింహకొండ వేదగిరి ఆశ్రమ నిర్వాహకులు శ్రీమాన్ మహేశానందస్వామి గ్రంథావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ మానవుల మనసుల్లోని మాలిన్యాన్ని తొలగించి జ్ఞానాన్ని అందించే మహోన్నత గ్రంథమైన భగవద్గీతను తెలుగు పద్యంగా రచన చేసిన ఘనత 'గీతా సుధాలహరి' గ్రంథ రచయితకు దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ పండితుడు మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తి గ్రంథ సమీక్ష చేశారు. అనంతరం అగస్త్యరెడ్డి వెంకురెడ్డిని ఆశీర్వచనాలతో, మంగళవాయిద్యాలతో శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఆంధ్రోపన్యాసకుడు బత్తిన సాయికుమార్‌రెడ్డి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో వర్ధమాన సమాజం అధ్యక్షకార్యదర్శులు వంటేరు వెంకటకృష్ణారెడ్డి, మజ్జిగ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'దేశం'లో అంతర్యుద్ధం

## • కొత్తగా చేరుతున్న నాయకులు

## • ముదురుతున్న వర్గ విభేదాలు



*ఈ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ చచ్చిపోయిందని చాలామంది అంటున్నారు. వాస్తవమేంటంటే అది చచ్చిపోలేదు. తెలుగు దేశంపార్టీ రూపంలో బ్రతికేవుంది. పచ్చినిజం ఏంటంటే ఎన్టీఆర్ కాలం నాటి తెలుగుదేశమే చచ్చిపోయింది. ఇప్పు డున్నది కాంగ్రెస్ తెలుగుదేశమే. ఎవరు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా ఇది వాస్తవం.*

పార్టీ పేరు, పార్టీ జెండా, పార్టీ రంగు, పార్టీ సింబల్... ఇవి మాత్రమే తెలుగుదేశం. జెండా మారకున్నా అజెండా మారింది. ఇప్పుడున్న పార్టీలో 30శాతం మంది ఒరిజినల్ తెలుగుదేశం వాళ్లుంటే గొప్ప. 70శాతం మంది కాంగ్రెస్ వాళ్లే!

నెల్లూరుజిల్లాలోనూ కాంగ్రెస్‌పార్టీ తెలుగుదేశంగా రూపాంతరం చెందిందని చెప్పవచ్చు. పాతకాలం నాయకులు ఇద్దరు ముగ్గురు తప్పితే మిగతా అంతా కాంగ్రె సోళ్లు, లేదంటే కొత్తోళ్లే! ఒకప్పుడు తెలుగుదేశంపార్టీ క్రమశిక్షణకు మారుపేరుగా ఉండేది. జిల్లా స్థాయిలో ఇద్దరు ముగ్గురు నాయకుల మధ్య మాత్రమే వర్గ విభేదాలుండేవి. ఇప్పుడు కాంగ్రెస్, వైయస్సార్ కాంగ్రెస్ నుండి వలస వస్తున్న నాయకులతో తెలుగుదేశంపార్టీలో ప్రతి నియోజకవర్గంలోనూ వర్గపోరు తలెత్తుతోంది.

నెల్లూరు నగరంలోనూ, రూరల్ నియోజకవర్గాలలోనూ పాత నాయకులను దాదాపుగా పక్కనపెట్టేశారు. కాంగ్రెస్ నుండి వచ్చిన ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ఆనం వివేకా, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డిలు ఈ రెండు నియోజకవర్గాలపై పెత్తనం చెలాయిస్తున్నారు. ఈ రెండు నియోజకవర్గాలకు కన్వీనర్లుగా వున్న కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కిలారి వెంకటస్వామినాయుడులు దాదాపు డమ్మీలైనట్లే! సూళ్లూరుపేటలో చూస్తే 1983 నుండి పార్టీకి కాపలా వున్న వేనాటి రామచంద్రారెడ్డిని పక్కన పెట్టేసి కాంగ్రెస్ నుండి వచ్చిన ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, కాంట్రాక్టర్ గంగా ప్రసాద్‌లకు ప్రాధాన్యతనిస్తున్నారు. దీంతో ఇక్కడ ఇరువురు నాయకుల మధ్య పరిస్థితి నిప్పు, ఉప్పులా వుంది.

వైకాపా నుండి వచ్చిన ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్‌కు గూడూరు పార్టీ బాధ్యతలు అప్పగించారు. పార్టీకి పాత కాపు బల్లి దుర్గాప్రసాదరావు, మొన్న ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన జ్యోత్స్న లతలు దీనిపై మండిపడుతున్నారు. పార్టీలో మొన్నటి దాకా బల్లి, జ్యోత్స్నలతల మధ్య విభేదాలుండేవి. పాశం రాకతో పార్టీలో మూడు వర్గాల మధ్య తన్నులాట మొదలైంది. ఆత్మకూరు నియోజకవర్గంలో చూస్తే 2014ఎన్నికల్లో గూటూరు కన్నబాబు ఒంటరి పోరాటమే చేశాడని చెప్పొచ్చు. అయితే అక్కడ అతను సరిపోడని, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మెన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డిని తెలుగుదేశంలోకి తీసుకున్నారు. కొంతకాలం కన్న బాబు, మెట్టుకూరుల మధ్య వర్గ విభేదాలు నడిచాయి. మాజీమంత్రి ఆనం రామ నారాయణరెడ్డి కూడా పార్టీలో చేరడంతో నియోజకవర్గంలో మూడు వేర్వేరు కుంపట్లను వెలిగించినట్లయ్యింది. ఇక కోవూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ నుండి వచ్చి తెలుగుదేశం ఎమ్మెల్యేగా గెలిచిన పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డికి, 2014 దాకా పార్టీ కేడర్‌ను లాక్కొచ్చి సీటు మిస్సయిన పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డికి మధ్య ప్రత్యక్షంగా, పరోక్షంగా వార్ నడుస్తుండడం చూస్తూనే వున్నాం.

ఎమ్మెల్యేలు బొల్లినేని రామారావు, కురుగొండ్ల రామకృష్ణ, మాజీఎమ్మెల్యే బీద మస్తాన్‌రావులు ఇన్‌ఛార్జ్‌లుగా వ్యవహరిస్తున్న ఉదయగిరి, వెంకటగిరి, కావలి నియోజకవర్గాలలో మాత్రమే పార్టీలో ఎటువంటి వర్గపోరు లేకుండావుంది.

## మత్స్యకారులకు సైకిళ్ళు, వలలు



మత్సకారులకు సైకిల్, వలలు పంపిణీ చేస్తున్న జడ్పీ ఛైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, పక్కన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు పొదలకూరు రోడ్డులోని జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో గత నెల 30వ తేదీ నెల్లూరు రూరల్ మండలానికి సంబంధించి సుమారు 70సైకిళ్లు, వలలను ఎస్సీ, ఎస్టీ మత్స్యకారులకు జడ్పీ ఛైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు పంపిణీ చేశారు.

## రక్తదానంపై అవగాహన పెంచుకోవాలి



రక్తదాన శిబిరంలో పాల్గొన్న నెల్లూరు నగర ఎమ్మెల్యే పి.అనిల్‌కుమార్‌రెడ్డి

ప్రతిరోజూ అనేక చోట్ల రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నా, అనేకమంది రక్తం అందక ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని, ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంచుకోవాలని నెల్లూరు నగర ఎమ్మెల్యే పి.అనిల్‌కుమార్‌యాదవ్ అన్నారు. నెల్లూరు ఇరుకళలమ్మ గుడి వద్ద గల సులోచన ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్‌లో స్వాన్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ వారి సహకారంతో మేడే సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాన్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో మరెన్నో ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టాలని, యువత చేసే సేవా కార్యక్రమాలకు ఎప్పుడూ తనవంతు సహాయసహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ ఫ్లోర్ లీడర్ రూప్‌కుమార్‌యాదవ్, కార్పొరేటర్ గోగుల నాగరాజు, స్వాన్ సంస్థ సభ్యులు భానుతేజ, చందూ, అరుణ్, జన, శ్రావణ్, వినోద్ పాల్గొన్నారు.

## సరికొత్త సాంప్రదాయానికి శ్రీకారం



*యజమానికి ఉద్యోగికి మధ్య ఉండే వ్యక్తిగత సంబంధాలను బట్టి పనిలో ఫలితాలు వస్తుంటాయి. యజమాని కసురుకుని పని చెబితే ఉద్యోగి చేసే పని ఏడ్చినట్లే ఉంటుంది. అదే యజమాని ప్రశాంతంగా పని చెబితే, ఎంతో గౌరవంగా మాట్లాడితే ఆ ఉద్యోగి చేసే పని ఫలితం ఎంతో ఘనంగా వుంటుంది. క్రిందిస్థాయి సిబ్బంది చేత పని చేయించు కోవాలంటే వారితో మానవతా సంబంధాలకు పెద్దపీట వేయాలి. ప్రైవేట్ కంపెనీలకైనా, ప్రభుత్వ శాఖలకైనా ఇది వర్తిస్తుంది.*

1999 ప్రాంతంలో జిల్లా ఎస్పీగా పని చేసిన కె.శ్రీనివాసరెడ్డి తన శాఖలో పోలీసు సిబ్బందిని ఎంతో గౌరవించే వారు. పోలీసు శాఖలో పాతుకుపోయి వున్న 'దొర' సంస్కృతికి తెరదించింది ఆయనే! సాధారణ కానిస్టేబుల్స్‌ను సైతం తన ఎదురుగా కూర్చోమని చెప్పి సమ స్యలు వినేవాళ్లు. మళ్ళీ చాలాకాలానికి పోలీసు సిబ్బందిని ఆ స్థాయిలో గౌరవించే ఎస్పీని చూస్తున్నాం.

ఎస్పీ ఒక్కడే నిజాయితీగా వున్నంత మాత్రాన, ఆయన ఒక్కడే పని చేసినంత మాత్రాన ఈ జిల్లా పరిస్థితులు మారి పోవు. ఎస్పీ గట్టిగా పనిచేస్తే వచ్చే ఫలి తానికి, అదే ఎస్పీ తన సిబ్బంది అందరి చేత గట్టిగా పనిచేయిస్తే వచ్చే ఫలితానికి చాలా తేడా వుంటుంది. బాస్‌కి సిబ్బం దికి మధ్య ఆరోగ్యకరమైన సంబంధాలుంటే ఉమ్మడి కృషి ద్వారా మంచి ఫలితాలు సాధించే అవకాశ ముంటుంది.

ఇప్పుడు జిల్లా ఎస్పీ విశాల్‌గున్ని కూడా ముందు తన శాఖలోని సిబ్బం దితో సత్సంబంధాలను కోరుకుంటున్నారు. ఈ క్రమంలోనే పోలీసు సిబ్బంది వివ రాలను నమోదు చేయించి, ప్రతి పోలీ సుకు కూడా వారి బర్త్‌డే రోజున గ్రీటింగ్స్ పంపుతున్నారు.

ఈ కార్డు విలువ రూపాయో, రెండు రూపాయలు కావచ్చు. కాని ఎస్పీ సంత కంతో వచ్చిన ఆ శుభాకాంక్షల కార్డును అందుకున్న సాధారణ పోలీసు పొందే ఆనందానికి విలువ కట్టలేము. ఇలాంటి ప్రయత్నాలు పోలీసుల్లో ఉత్సాహాన్ని పెంచడమేకాదు, ఎస్పీ చేపట్టే పనుల్లో సిబ్బంది సైతం హుషారుగా పాల్గొనేలా చేస్తాయి.

సాధారణ పోలీసు సిబ్బందిని కూడా గుర్తించి గౌరవించే సాంప్రదాయానికి శ్రీకారం చుట్టిన విశాల్ అభినందనీయుడే!

## నెల్లూరులోనూ ఆది మూలాలు



ఆదాయానికి మించిన ఆస్థుల కేసులో ఏసిబికి చిక్కిన కాకినాడ రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ ఆదిమూలం మోహన్ అవినీతి మూలాలు నెల్లూరు జిల్లాలోనూ వున్నాయి. దీనిపై నెల్లూరు ఏసిబి అధికా రులు విస్తృతంగా సోదాలు చేపట్టారు. కాకినాడలో మోహన్ ఇంటిపై దాడి చేసినప్పుడు ఏసిబి అధికారుల కళ్లు బైర్లు కమ్మే స్థాయిలో ఆయన ఆస్థులు బయట పడడం జరిగింది. దాదాపు వందలకోట్ల విలువైన ఆస్తులు బయట పడ్డాయి. ఇవన్నీ ఆయనకు తాత, తండ్రుల నుండి వచ్చిన వారసత్వపు ఆస్తులు కావు. రవాణాశాఖలో ఉద్యోగిగా చేరిన తర్వాత సంపాదించినవే! అయితే ప్రభుత్వ ఉద్యో గిగా వచ్చిన జీతంతోనే ఇన్ని ఆస్తులు కొన్నారా... అంటే, ఈ లెక్కన ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కూడా వందలకోట్ల ఆస్తులు కలిగివుండాలి. ఇదంతా కూడా అవినీతి సంపాదనేనని చెప్పొచ్చు.

ఇక ఆదిమూలం మోహన్‌కు నెల్లూరు జిల్లాతో గట్టి సంబంధాలే వున్నాయి. ఆయన నెల్లూరు జిల్లా రవాణాశాఖలో 2003 నుండి 2005వరకు ఆర్టీఓగాను, 2014, 15 సంవత్సరాలలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌గాను పని చేశాడు. ఈ కాలంలోనే లంచాల రూపంలో వచ్చిన డబ్బును రియల్ ఎస్టేట్, మద్యం వ్యాపారాల వైపు మళ్లించి అక్కడ బాగానే సంపాదించాడని సమాచారం. వింజమూరు, వరికుంటపాడు మండలాల్లో భూములు కొన్నాడని తెలుస్తోంది. అలాగే పలు ఆస్తులు బినామీ పేర్ల మీద వున్నట్లు సమాచారం రావడంతో ఈమేరకు ఏసిబి అధికారులు కూపీలాగుతున్నారు.



# గూడూరు డివిజన్ వార్తలు

## కరువు మండలంగా ప్రకటించాలి



మాట్లాడుతున్న గూడూరు తహశీల్దార్ సత్యవతి

గూడూరు మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు, కూలీలు పనుల్లేక అవస్థలు పడుతున్నారని, గూడూరును కరువు మండలంగా ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ ఒక ప్రకటనలో కోరింది. అనంతరం తహశీల్దార్ సత్యవతికి అర్జీని సమర్పించారు. సోమవారం నాడు ప్రజావిజ్ఞప్తుల దినంలో పలు గ్రామాల ప్రజలు తమ సమస్యలు విన్నవించారు. అనంతరం సబ్‌కలెక్టర్ గిరీషాను కలిసి గూడూరును కరువు మండలంగా ప్రకటించాలని కోరారు.

## ఆర్యవైశ్య మహిళా చలివేంద్రం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డిఎస్పీ బి.శ్రీనివాస్

గూడూరు పట్టణంలోని ఆసుపత్రిరోడ్డులో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహిళా విభాగం ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రాన్ని గూడూరు డిఎస్పీ బాదిపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇలాంటి చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుగ్గిశెట్టి దీప్తిలక్ష్మి మాట్లాడుతూ తమ సంఘం ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ సుబ్బారావు, ఎస్సైలు దశరథరామారావు, బాబి, పాన్‌బ్రోకర్ అసోసియేషన్ ప్రతినిధి సోమిశెట్టి చెంచురామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఒడుగుల కార్యక్రమం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, పక్కన అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ తదితరులు

గూడూరు పట్టణంలోని షాదీ మంజిల్‌లో ఆదివారం జరిగిన ఉచిత ఖత్నా కార్యక్రమంలో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, ముస్లిం సోదరుల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నో మంచి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. పేద పిల్లలకు ఉచిత ఖత్నాలు నిర్వహిస్తున్న మహ్మదీయన్ వెల్ఫేర్ నెట్‌వర్క్‌ను ఆయన అభినందించారు. ముస్లిం శ్మశానవాటిక ప్రహరీగోడ నిర్మాణానికి నిధులు మంజూరుయ్యాయన్నారు. ఆ సంస్థ అధ్యక్షుడు షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో 150మంది ముస్లిం పేద పిల్లలకు డాక్టర్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో ఒడుగుల కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వాటంబేడు శివకుమార్, అనీష్, అహ్మద్, నాజరుద్దీన్, కరీముల్లా, రఫీ, రహంతుల్లా ఇస్మాయిల్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు




చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ పొనకాదేవసేన

వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఆసరాగా చలివేంద్రాలు నిలుస్తాయని మున్సిపల్ చైర్‌పర్సన్ పొనకా దేవసేన అన్నారు. ఆదివారం చలివేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ పలు స్వచ్ఛంధ సంస్థలు పట్టణంలో చలివేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం మంచి పరిణామమన్నారు. ప్రజలు ఎండ ధాటి నుంచి సేదతీరేందుకు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కవర్ల వాడకాన్ని నిషేధించి స్వచ్ఛ మున్సిపాలిటీకి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవాసంస్థ అధ్యక్ష, కార్యదర్శులు బాల రాజు, బాలకృష్ణంరాజు, టూటౌన్ ఎస్ఐ నరేష్, పురుషోత్తమరాజు, నరసరాజు, సుబ్బరాజు, నాగరాజారావు, వివేక్‌రాజు, చంద్రశేఖర్‌రాజు, నారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

### సంస్కృతీ సమ్మేళనం ఆధ్వర్యంలో

## రాష్ట్ర స్థాయి నాటక పోటీలు

గూడూరు డివిఆర్ కమ్యూనిటీ ఒపెన్ ఆడిటోరియంలో ఈ నెల 5, 6, 7తేదీ లలో సంస్కృతీ సమ్మేళనం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి నాటక పోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్కృతి సమ్మేళనం అధ్యక్షుడు సిద్దారెడ్డి జనార్దన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక సొసైటీలోని జనార్దన్‌రెడ్డి నివాసంలో గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మేళనం ఆధ్వర్యంలో 62ఏళ్లుగా క్రమం తప్పకుండా ప్రతి యేటా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యదర్శి కె.మునిగిరీష్ మాట్లాడుతూ అధ్యక్షుడు సంస్థకు రూ.20 లక్షలు, దాతలు 10లక్షలు విరాళాలుగా అందజేయడంతో శాశ్వత నిధిని ఏర్పాటు చేసి, వచ్చే వడ్డీతో సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తున్నామన్నారు. ముగింపు కార్యక్రమానికి శంకరాభరణం రాజ్యలక్ష్మి ముఖ్య అతిథిగా విచ్చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.చెంచురామయ్య, జె.శివయ్య, కె.మురళీకృష్ణ, టి.నాగేశ్వరరావు, జీజీ నాయుడు, అశోక్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## మేడే వేడుకలు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కార్మికులు

గూడూరు పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో మేడే వేడుకలను కార్మికులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి... అనే నినాదాలతో గూడూరు పట్టణంలోని ప్రధానరోడ్లన్నీ మార్మోగాయి. అన్ని వర్గాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు, ఆటో, ముఠా కార్మిక సంఘాల కార్మికులు ర్యాలీల్లో పాల్గొన్నారు. బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద, కూరగాయల మార్కెట్ వద్ద సిపిఐ, ఏఐటియుసి, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్, ముఠా యూనియన్, ప్రైవేటు స్కూల్ బస్ డ్రైవర్స్, క్లీనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మోదుగుల ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. కార్మికులందరూ ఐక్యంగా ఉండి పోరాడితేనే సమస్యలు పరిష్కరించుకోగలమన్నారు. ఈ సందర్భంగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ల జిల్లా, నియోజకవర్గ కార్యదర్శులు సి.వి.ఆర్.కుమార్, ఎస్.కె.ఖాలేషా, నారాయణ, సిహెచ్ ప్రభాకర్, బి.వి.రమణయ్య, నిరంజన్‌కుమార్, వెంకటేశ్వర్లు, వై.సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలల బలోపేతానికి సహకరించండి



గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పాశం సునీల్

గూడూరు పట్టణంలోని రోడ్లు భవనాల అతిథిగృహంలో ఎస్‌కెఆర్ ప్రభుత్వ కళాశాల పూర్వవిద్యార్థులు ఆవిష్కరించిన గోడపత్రిక కార్యక్రమంలో ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించి వాటి బలోపేతానికి సహకరించాలన్నారు. నేడు ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలలు పనిచేస్తున్నాయన్నారు. తాను కూడా అదే కళాశాలలో చదవడం జరిగిందన్నారు. కళాశాలలో అవసరమైన మౌలిక వసతులకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సరళకుమారి, పూర్వవిద్యార్థులు దశరథ రామిరెడ్డి, నాగేంద్రప్రసాద్, బిల్లు చెంచు రామయ్య, కె.సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కరువు నివారణ చర్యలు చేపట్టాలి

### - బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి

గ్రామాల్లో తాగేందుకు నీరు దొరకడం లేదు. జీవాలకు పశుగ్రాసం దొరక్క అమ్ముకుంటున్నారు. ప్రభుత్వం వెంటనే మంచి నీటి సరఫరా, గ్రామీణ ఉపాధిహామీ పనులు త్వరగా చేపట్టి ప్రజల్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నెల్లూరులోని జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. నీరు- చెట్టు పథకంలో అవినీతి జరగకుండా చేయాలని, వాటర్ షెడ్స్ నిర్మాణం, ఇంకుడుగుంతలతో పాటు చిన్న పాటి వనరులను, చెరువులను, కుంటలు పూడిక తీయడం తదితర పనులు చేపట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్రం నిర్మిస్తున్న ప్రాజెక్టులతో రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలు ఎడారులు కానున్నాయన్నారు. ఆర్డీఎస్ కాలువ, గుండ్రేవు రిజర్వాయర్ నిర్మాణంతో 50టిఎంసీల నీటిని మనం వాడు కోవచ్చన్నారు. గండికోట రిజర్వాయర్ 26 టిఎంసీలు, గాలేరి, నగరి, హింద్రీనివా, వెలుగోడు ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయ కులు పాల్గొన్నారు.

# చంద్రబాబుపై జాతీయ నేతల ఆగ్రహం

గల్పిక 2

**జరిగిన కథ : ఏపిలో మూడుపార్టీలను ఒకటి చేస్తే తెలుగుదేశమే శాశ్వతంగా అధికారంలో ఉంటుందని నారా లోకేష్ ఆలోచిస్తాడు. అనుకున్నదే తడవుగా తన తండ్రికి తన ఆలోచన చెప్పి ఆయన వద్ద ఎమ్మెల్యేల కొనుగోలుకు పర్మిషన్ తీసుకుంటాడు. ఏపిలో ఒక్కో ఎమ్మెల్యేను 10 నుండి 30కోట్ల రూపాయల వరకు కొంటున్నారని తెలుసుకుని వివిధ రాష్ట్రాల ఎమ్మెల్యేలు తమను కూడా కొనుక్కోవాలంటూ ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్ వద్దకు వస్తారు. వారితో చంద్రబాబు... నాకు కేవలం వైకాపా ఎమ్మెల్యేలే కావాలని చెప్పగా, నీకు ఎంతమంది వైకాపా ఎమ్మెల్యేలు కావాలని ఓ గొంతు అరుస్తుంది. చంద్రబాబు అటు వైపు చూస్తాడు. అక్కడ జగన్ కనపడతాడు.**

**తర్వాత...**

జగన్‌ను చూడగానే చంద్రబాబు విపరీతమైన ఆశ్చర్యానికి లోనవుతాడు. అదే ఆశ్చర్యంతో అతను... మీ పార్టీ ఎమ్మెల్యేలను నువ్వు మాకివ్వడమేంటి... అయినా నువ్వే మీ పార్టీ ఎమ్మెల్యేలను మా పార్టీలో చేరిస్తే కిక్కేముంటుంది... మా వాళ్లు వెళ్లాలి... రహస్యంగా మాట్లాడాలి, తర్వాత వారి గురించి పత్రికల్లో ఊహాగానాలు రావాలి... జగన్ నిరంకుశ ధోరణి నచ్చలేదని, చంద్రబాబు అభివృద్ధిని మెచ్చి తెలుగుదేశంలో చేరుతున్నామని వాళ్లు ప్రకటనలివ్వాలి... ఇంత తంతు జరగాల్సివుందన్నాడు. దానికి జగన్... మళ్లీ నోటు, ఓటు కేసులో ఎక్కడ చిక్కుకుంటారోనని ముందు జాగ్రత్తగా చెబుతున్నా, ఈ రిస్కంతా మీకెందుకు చెప్పండి. మీకెంతమంది ఎమ్మెల్యేలు కావాలో చెప్పమంటున్నానుగా, అంతమందిని నేనే పంపిస్తానుగా, విడివిడిగా బేరమాడేపని కూడా లేదు. సింగిల్ సిట్టింగ్‌లో పనైపోతుందన్నాడు. చంద్రబాబు... అలాగైతే మేము ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తున్నామని ఢిల్లీకిపోయి అందరికీ డప్పు కొట్టి చెప్పడమెందుకు? అని అడిగాడు. జగన్ బదులిస్తూ... దానికదే, దీనికిదే అని చెప్పాడు. నేను మా పార్టీ వాళ్లతో మాట్లాడి నీకు విషయం చెబుతాలే అని చంద్రబాబు చెప్పడంతో జగన్ అక్కడనుండి వెళ్లిపోయాడు. చంద్రబాబు అక్కడే వున్న సోమిరెడ్డిని పిలిచి... ఈ జగన్ వాలకం చూస్తుంటే నాకెందుకో అనుమానంగా వుంది, అసలింతకు ఏం జరిగిందో ఎంక్వైరీ చేసి సమాచారం రాబట్టు అని చెప్పాడు. సోమిరెడ్డి... యస్ బాస్ అంటూ క్షణం కూడా ఆలస్యం చేయకుండా నెత్తిమీద గూఢాచారి 116 టోపీ, చేతిలో భూతద్దం పట్టుకుని బయలు దేరాడు. అంతలో చంద్రబాబు సెల్‌ఫోన్ మోగింది. ఫోన్ ఎత్తాడు. అవతల ఢిల్లీ నుండి కాంగ్రెస్ నేత అహ్మద్‌పటేల్... చంద్రబాబు గారు, ఇదేమన్నా పద్ధతిగా వుందా, నిన్ననే జగన్ వచ్చాడు. ఏపిలో ఒక్కో ఎమ్మెల్యేను 30కోట్లకు కొంటున్నారటగా, మీ ఇష్టప్రకారం రేట్లు పెంచేస్తే ఎలా... మీరు ఎమ్మెల్యేకే 30కోట్లిస్తే, రేపు మేం ఎన్డీఏను కూలదోయాలన్నా, కీలక బిల్లులను ఆమోదించుకోవాలన్నా ఒక్కో ఎంపీ కొనుగోలుకు వందలకోట్లు పెట్టాల్సి వుంటుంది. ఎట్నోనయం 1998లో అణుబిల్లు పెట్టినప్పుడు మీరు అధికారంలో లేరు. లేకుంటే అప్పుడు కొన్న ఎంపీలకు వేలకోట్లు ఖర్చయ్యుండేది. ఎమ్మెల్యేలు, ఎంపీల రేట్లను మీ ఇష్టప్రకారం పెంచొద్దు. అన్ని పార్టీలతో కలిసి ఒక అసోసియేషన్‌ను ఏర్పాటు చేద్దాం. ఎవరికి ఎంత రేటు అన్నది ఆ అసోసియేషన్ ద్వారా నిర్ణయిద్దామని చెప్పి పెట్టేశాడు. వెంటనే లాలూ ప్రసాద్‌యాదవ్ ఫోన్ చేసి... శభాష్ చంద్రబాబు, ఎమ్మెల్యేలకు నీ వల్ల భలే విలువ వచ్చింది, రేపు ఎప్పుడన్నా నాకు ఇది బాగా ఉపయోగపడుతుందని చెప్పి పెట్టేశాడు. ఆ తర్వాత వరుసగా అఖిలేష్‌యాదవ్, హరీష్‌రావత్, జయలలిత, మమతాబెనర్జీ, అమిత్‌షా... వంటి నాయకులు చంద్రబాబుకు ఫోన్‌లు చేసి... నీ దగ్గర డబ్బులున్నాయని చెప్పి ఎమ్మెల్యేలకు ఇన్నేసి కోట్లు రేటు పెంచుతారా... నీలాగా డబ్బులు లేని మా పరిస్థితి ఏంటి? రేపు మేం ఎమ్మెల్యేలను, ఎంపీలను కొనాలంటే ఈ రేట్లతో సాధ్యమయ్యే పనేనా? దేశ రాజకీయాలంటే కలగాపులగం చేసాం, మొన్నటిదాకా ఎమ్మెల్యే, ఎంపీల రేట్లు మదనపల్లె మార్కెట్‌లో కిలో రూపాయిలాగా ఉన్న టమోటాల్లా వున్నాయి. ఇప్పుడు ఆ టమోటాలు 50రూపాయలైనట్లు, నువ్వు ఎమ్మెల్యేల రేట్లు అమాంతం పెంచావంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వాళ్ల చీవాట్లతో చంద్రబాబుకు తల వాచిపోయింది. రెస్ట్ తీసుకుందామనుకుంటూ అక్కడ నుండి ఇంటికి బయల్దేరాడు.

★★★★★

చంద్రబాబు రాత్రి రెండు పుల్కాలు తిని హాల్‌లో కూర్చుని బెడ్‌రూంలో వున్న తన మనుమడు దేవాన్ష్‌తో ల్యాప్‌టాప్‌లో ఛాటింగ్ చేస్తున్నాడు. అంతలో అక్కడకు సోమిరెడ్డి వచ్చాడు. ఆయన చేతిలో ఓ సి.డి వుంది. చంద్రబాబు నవ్వుతూ... హనుమంతుడిని చూసి రమ్మంటే కాల్చివచ్చాడు, నిన్ను చూసి రమ్మంటే సిడితో వచ్చావ్, నేను చెప్పిన జగన్ మేటర్ ఏమన్నా తేలిందా? అని అడిగాడు. అందుకు సోమిరెడ్డి... టోటల్ సబ్జెక్ట్ అంతా ఇందులో వుందంటూ సిడిని చంద్రబాబుకు ఇవ్వగా, ఆయన దానిని ల్యాప్‌టాప్‌లో పెట్టి ఆన్ చేశాడు. ల్యాప్‌టాప్ స్క్రీన్‌పై సీన్‌లు మొదలయ్యాయి.

లోటస్‌పాండ్‌లో వైకాపా కార్యాలయం. జగన్ తన పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశమై వున్నాడు. ఎమ్మెల్యేలందరూ మౌనంగా వున్నారు. వారిలో ఏదో తెలియని బాధ వుంది... జగన్ వారితో... ఇక్కడుంటే మీకు పైఆదాయం లేదు. రేపు ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా డబ్బులుండవు. మొన్న ఎన్నికలకే ఉన్న ఆస్తులను అమ్ముకున్నారు. కాబట్టి శుభ్రంగా తెలుగుదేశంలోకి పోండి. 20 నుండి 30కోట్ల దాకా ఇస్తున్నారంట... మన పార్టీకి ఓ ఐదు కోట్లు ఫండ్‌గా ఇవ్వండి... వచ్చే ఎలక్షన్ చేయాలి కదా, మీరు అధికార పార్టీ ఎమ్మెల్యేలవుతారు కాబట్టి ఎలాగూ కాంట్రాక్ట్‌లు, ఇసుక రీచ్‌లు, ప్రభుత్వ పథకాల ఆదాయం, ఉద్యోగుల బదిలీల ఆమ్యామ్యాలు... ఇలా ఎన్నో రకాల లాభాలున్నాయి. అక్కడ బాగా సంపాదించుకోండి, ఎన్నికలప్పటికి మళ్లీ రండి... మీ టిక్కెట్లు ఎక్కడికీ పోవు... అక్కడ డబ్బు సంపాదించుకుని వస్తే ఇక్కడ సీటు గ్యారంటీ, చెవిరెడ్డి, కోటంరెడ్డి, పెద్దిరెడ్డి, రోజా, ఆర్కే, అనిల్ లాంటి కొద్దిమంది వుండి మిగతా వాళ్లు తెలుగుదేశంలోకి వెళ్లండి... వీళ్లు కూడా తెలుగుదేశంలోకి పోతే వాళ్లకు లేనిపోని అనుమానాలొచ్చి అసలుకే మోసం వస్తుందని అన్నాడు. దానికి బి.రాజశేఖర్‌రెడ్డి లేచి... సార్, మిమ్మల్ని వదిలి వెళ్లాలంటే మాకు మనసొప్పడం లేదు, కష్టమైనా, నష్టమైనా మీతోనే ఉంటామన్నాడు. జగన్ వారిస్తూ... నా మాట వినండి, మీ మంచికోరే చెబుతున్నాను, మీ కోసం, మన పార్టీ భవిష్యత్ కోసం తెలుగుదేశంలో చేరండి... నేను వెళ్లి చంద్రబాబుతో బేరం కుదుర్చుకుని వస్తాను. ఇక రెండో మాట లేదు అంటూ లేచాడు.

★★★★★

ల్యాప్‌టాప్‌లో ఈ సీన్లు చూసిన చంద్రబాబు నోరెళ్లబెట్టాడు. జగన్ తన ఎమ్మెల్యేలతో మనపై ఇంత పెద్ద ప్రయోగం చేయబోయాడా... ఇక జాగ్రత్త పడదాం అంటూ... సోమిరెడ్డి భుజం తట్టి. వెల్‌డన్ మై బాయ్, మంచి ఇన్ఫర్మేషన్ రాబట్టావ్, కీపిటప్ అని అన్నాడు. చంద్రబాబు భుజం తట్టడంతో వామనుడులాంటి సోమిరెడ్డి 'బాహుబలి' అంత అయ్యాడు.

## మేషం



అశ్వని, భరణి, కృతిక 1 పాదము

గృహ వస్తు వాహన రిపేర్లుంటాయి. భారీగా పెట్టుబడులు పెట్టవద్దు. ప్రముఖులను ముఖ్య వ్యక్తులను కలుసుకొంటారు. విద్యార్థులకు ఉన్నత అవకాశాలు లభించగలవు. కుటుంబ సౌఖ్యం లభించగలదు. వృత్తి ఉద్యోగ బాధ్యతలలో జాగ్రత్తగా ఉండండి. వ్యాపార వర్గాలకు మంచి అభివృద్ధి ఆదాయముంటుంది. కొన్ని అదనపు ఖర్చులు తప్పవు.

## వృషభం



కృతిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశీర్ష1, 2పాదాలు

ఉద్యోగులకు మంచి సమర్థత గౌరవాలుంటాయి. అనుకున్న పనులు నిదానంగా జరుగుతాయి. సొంత నిర్ణయాలతో ముందుకు సాగండి. కళాక్రీడా శాస్త్ర సాంకేతిక రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రయాణాలుండగలవు. కుటుంబంలో మీ బాధ్యతలు పెరుగుతాయి. ఆరోగ్యం బాగుంటుంది. తొందరపాటుగా ప్రవర్తించడం, మాట్లాడటం చేయవద్దు.

## మిధునం



మృగశీర్ష 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

బంధువులతో అధికారులతో సత్సంబంధాలు నెలకొంటాయి. శుభకార్యాలు నిర్ణయం కావడం, దూర ప్రయాణాలుండగలవు. ఆరోగ్య విషయంలో శ్రద్ధ చూపాలి. పనులు ఆలశ్యమైనను అనుకూలించగలవు. ఖర్చుల భారం పెరుగుతుంది. చేబదుళ్ళు, ఋణం చేయవలసి రావచ్చు. వృత్తి వ్యాపారాలు సంతృప్తికరంగా ఉండి, సామాన్య ఆదాయం ఉంటుంది.

## కర్కాటకం



పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

కుటుంబసభ్యులతో కొద్ది విభేదాలు ఉండినను సర్దుబాటు అగును. పెట్టుబడుల విషయంలో అగ్రిమెంట్లు కుదురుతాయి. శుభకార్యాలు నిర్ణయం కావడం, గృహ నిర్మాణాలు వంటివి వేగంగా జరగడం ఉంటుంది. ఆరోగ్యం ఫరవాలేదు. మార్కెటింగ్ వారికి, షేర్ల యందు లాభాలుంటాయి. ప్రభుత్వ అనుమతులు, బ్యాంకు ఋణాలు అందుకుంటారు.

## సింహం



మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

ఉద్యోగ ప్రయత్నాలలో అవకాశాలుంటాయి. పనులందు టెన్షన్ పడకుండా జాగ్రత్తగా నిర్వహించండి. శుభకార్యాల ఖర్చులుంటాయి. నిర్మాణాలు నిదానంగా జరుగుతాయి. గృహ వస్తు వాహన రిపేర్లుండగలవు. విద్యార్థులు ఉన్నత కోర్సులకు సిద్ధపడతారు. దూర ప్రయాణాలు నిర్ణయం కాగలవు. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. తొందరపాటు నిర్ణయాలు చేయవద్దు.

## కన్య



ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

ఉద్యోగార్థులు ఇంటర్వ్యూలందు శ్రద్ధ పెట్టండి. బంధువర్గంతో సమస్యలు రావచ్చును. ఆర్థిక కుటుంబ సమస్యలు కొద్దిగా ఉండి చికాకు పరుస్తాయి. మిత్రుల సహకారం పొందుతారు. స్థిరాస్తులపై రాబడి ఉంటుంది. వృత్తి వ్యాపారాలు సామాన్యంగా ఉండి రాబడి విషయంలో అసంతృప్తి ఉంటుంది. అధికారులకు స్థానచలనం, కుటుంబ సౌఖ్యముంటుంది.



**బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు**

బాలాజీనగర్, నెల్లూరు

## రాశి - మీ వాసి

తేది. 6.05.2016 నుండి
తేది. 12.05.2016 వరకు

ఈ వారం మేషంలో రవి బుధ శుక్రులు, మేష వృషభ మిధున కర్కాటక రాశులలో చంద్రుడు, సింహంలో గురు రాహువులు, వృశ్చికంలో శనికుజులు, కుంభంలో కేతువు సంచరిస్తారు.

**పంచాంగము:**

శుక్రమౌఢ్యమి మరియు డొల్లు కర్తరి.
ముహూర్తములు లేవు

9తేది సోమవారము అక్ష తదియ

11తేది బుధవారము
జగద్గురు ఆదిశంకరాచార్య స్వామి జయంతి.

**చైత్ర మాస కృష్ణపక్ష తిధులు**

| | | | |
|---|---|---|---|
| తేది. 6 | శుక్ర | అమావాస్య | రా॥ గం.1.17వ॥ |

**వైశాఖ మాస శుక్లపక్ష తిధులు**

| | | | |
|---|---|---|---|
| తేది. 7 | శని | పాడ్యమి | రా॥ గం.10.54వ॥ |
| తేది. 8 | ఆది | విదియ | రా॥ గం.8.42వ॥ |
| తేది. 9 | సోమ | తదియ | రా॥ గం.6.45వ॥ |
| తేది. 10 | మంగళ | చతుర్థి | సా॥ గం.5.05వ॥ |
| తేది. 11 | బుధ | పంచమి | సా॥ గం.3.47వ॥ |
| తేది. 12 | గురు | షష్ఠి | సా॥ గం.3.00వ॥ |

## తుల



చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

శుభకార్య ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. బంధువుల రాకపోకలు పెరుగుతాయి. వ్యాపార ఒప్పందాలు జరుగగలవు. ఉద్యోగులకు అధికారులతో సత్సంబంధాలుంటాయి. అనుకోని ప్రయాణాలుంటాయి. సేవా సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొంటారు. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు దొరుకుతాయి. హామీలు, ఋణాలు ఇవ్వవద్దు. వృత్తి ఉపాధి వ్యాపార రంగాల్లో నిలద్రొక్కుకుంటారు.

## వృశ్చికం



విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

వృత్తి ఉపాధి పథకాలు లాభసాటిగా ఉంటాయి. వ్యాపార వర్గాలకు ఆశించిన అభివృద్ధి ఆదాయం ఉండదు. కోర్టు కేసులందు ఆలస్యం జరుగుతుంది. అన్ని విషయాలలోకి మిమ్మల్ని లాగాలని చూస్తారు. జాగ్రత్త పడండి. శుభవార్తలు వింటారు. ప్రభుత్వ పరమైన పనులందు ఆలస్యం జరుగుతుంది. తొందరపాటు లేకుండా సంప్రదించి, ఆలోచన చేసి నిర్ణయాలు తీసుకొనండి.

## ధనుస్సు



మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

కుటుంబ విలాసాల ఖర్చులు తప్పనిసరిగా ఉంటాయి. స్థిరాస్తుల కొనుగోలుకు అవకాశాలు లభిస్తాయి. ప్రభుత్వ అనుమతులు, ఋణాలు మంజూరు కాగలవు. ఉద్యోగులకు మంచి గుర్తింపు గౌరవాలు, నిరుద్యోగులకు అవకాశాలు దొరకగలవు. శుభకార్యాలలో మీ ప్రమేయం ఉండి నిర్ణయం కాగలవు. బిడ్డల వల్ల చిన్న సమస్యలుంటాయి. శుభకార్యాలకు సహాయపడతారు.

## మకరం



ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

అధికారులకు స్థానమార్పులు, ఉద్యోగులకు గుర్తింపు, సమర్థత బాగుంటుంది. అనుకున్న పనులు సవ్యంగానే జరుగుతాయి. ఉద్యోగ ప్రయత్నాలలో అనుకూలత, కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. ఆర్థిక ఒప్పందాలలో జాగ్రత్త వహించండి. వృత్తి వ్యాపారాలు అభివృద్ధికరంగా ఉండి ఆదాయం పెరుగుతుంది. సోదర వర్గంతో కొద్దిపాటి విభేదాలు, ఇబ్బందులుండవచ్చు.

## కుంభం



ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. స్థిరాస్తులు కొనే ప్రయత్నాలు జరుగవచ్చును. రావలసిన బాకీలు, ప్రభుత్వ అనుమతులు లభించగలవు. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. ఆకస్మిక ప్రయాణాలుంటాయి. బలహీనతలను అలవాట్లను అదుపులో ఉంచండి. కొత్త వస్తువులు కొంటారు. అనుకున్న పనులు టెన్షన్ పెట్టినా విజయవంతంగా జరుపుతారు. కుటుంబసౌఖ్యం బాగుంటుంది.

## మీనం



పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకొనండి. ఉద్యోగులకు బాధ్యతల పెరుగుదల, బదిలీలు ఉండవచ్చును. షేర్లు లభిస్తాయి. కొత్త ఉద్యోగ ప్రయత్నాలకు అవకాశాలు దొరకవచ్చును. కొత్త వ్యాపారాలకు, పరిశ్రమల స్థాపనలకు ప్రయత్నాలు చేస్తారు. ప్రభుత్వ అనుమతులు, బ్యాంకు ఋణాలు లభించగలవు. శుభకార్య నిర్ణయాలు జరుగగలవు. అనుకున్న పనులు పూర్తి చేస్తారు.

# మిత్ర పక్షాలే శత్రుపక్షాలై...

- కావలిలో కుమ్ములాటలకు దిగిన బీజేపీ, టీడీపీ నేతలు
- ఇన్‌ఛార్జి మున్సిపల్ చైర్మన్ భరత్‌కుమార్ పై దాడి

**రాష్ట్రంలో మిత్ర పక్షాలైన తెలుగుదేశం, భారతీయ జనతాపార్టీల మధ్య కొంతకాలంగా విభేదాలు చాపకింద నీరులా తయారైనా నాయకులు మాత్రం పైకి కలసి పనిచేస్తున్నట్లు కనిపిస్తున్నారు. ఈ సమయంలో కావలి ఘటన పెద్ద దుమారాన్ని రేపే పరిస్థితులు కనిపిస్తున్నాయి.**

ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే కావలి పట్టణంలో బుదవారం ఉదయం ఆర్‌డీఓ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం భూగర్భ జలాలను పెంచేందుకు చేపట్టిన ఇంకుడు గుంటల కార్యక్రమాన్ని స్థానిక మున్సిపల్ ఇన్‌ఛార్జ్ చైర్మెన్ గుండ్లపల్లి భరత్‌కుమార్, అధికారుల పర్యవేక్షణలో ఆర్.డీ.ఓ లక్ష్మీనరశింహం, ఎ.యం.సి చైర్మెన్ దేవరాల సుబ్రమణ్యంలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వీరితో పాటు మరి కొందరు నాయకులు పాల్గొని ఇంకుడుగుంటలలో కంకర వేసి టెంకాయలు కొట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ క్రమంలో టి.డి.పి జిల్లా అధికార ప్రతినిధి ఆత్మకూరి బ్రహ్మయ్య మీడియాతో మాట్లాడేందుకు అవకాశం కలుగక పోవడంతో తీవ్ర నిరాశకు గురై అక్కడున్న మీడియా వారితో ... వారేనా మనుషులు మేము కాదా?... అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అది చూసిన భరత్‌కుమార్ ఏమైందని బ్రహ్మయ్య వద్దకు వెళ్ళాడు. ఈ క్రమంలో వారి ఇరువురి మధ్య తోపులాట మొదలైంది. ఇది గమనించిన బ్రహ్మయ్య బందువు చందు ఆగ్రహంతో భరత్ కుమార్ పై దాడి చేశాడు. మధ్యలో దేవరాల జోక్యం చేసుకుని ఇరువురికీ సర్దిచెప్పడంతో గొడవ సద్దుమణిగింది.



## రౌడీయిజానికి భయపడను

**- భరత్ కుమార్**

నేను మొదటి నుండి ప్రజా సేవకోసం ఉద్యమాలలో పాల్గొని అంచెలంచెలుగా ఎదిగి ప్రస్తుతం మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మెన్‌గా ప్రజలకు సేవలందిస్తున్నానని, ఇలాంటి రౌడీయిజానికి భయపడనని కావలి మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మెన్ గుండ్లపల్లి భరత్ కుమార్ అన్నారు. బుదవారం ఆర్‌డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంటల తవ్వకం కార్యక్రమంలో ఆయన పై జరిగిన దాడికి తీవ్రంగా స్పందించారు. ఈ విషయమై 2వ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆత్మకూరి బ్రహ్మయ్య, అతని అనుచరులు తనపై ఉద్దేశపూర్వంగానే దాడి చేశారని అన్నారు. టి.డి.పిలో గ్రూపులున్నాయని, ఒక వర్గం వారి ప్రోద్భలంతోనే ఇలా జరిగిందన్నారు. కారులో కర్రలు పెట్టుకుని రావడాన్ని చూస్తే ఎవరికైనా అర్థమౌతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రజల సమక్షంలో వారికిష్టం వచ్చినట్టు అసభ్యకర పదజాలంతో దూషించారన్నారు. అలాగే ఇంటికి వచ్చి చంపేస్తానంటూ బెదిరించారన్నారు. పట్టణ ప్రథమ పౌరుడిగా ఉన్న తనకే రక్షణ లేకపోతే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని అన్నారు. వీరి పై వెంటనే చర్యలు తీసుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు.



## కావలి కబుర్లు

## సీనియర్ కామ్రేడ్‌కు సన్మానం



కామ్రేడ్ పఠాన్ కాలేషాను సన్మానిస్తున్న సేవా సంస్థ నిర్వాహకులు

మేడే సందర్భంగా సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు పఠాన్ కాలేషాను అమ్మా సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న సీనియర్ పాత్రికేయుడు జలదంకి ప్రభాకర్ 6 దశాబ్దాలపాటు కార్మికులు సంక్షేమానికి ఎనలేని కృషి చేసిన కాలేషాను కొనియాడారు. కార్యక్రమంలో మురళీ, వెంకటేశ్వర్లు, బాబూరావు, మధుబాబునాయుడు పాల్గొన్నారు.

## చైర్మెన్ ఫలితంపై హైకోర్టుదే నిర్ణయం

కావలి పురపాలక సంస్థ ఛైర్‌పర్సన్‌గా అలేఖ్య ఎన్నికపై హైకోర్టు నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రెండు నెలల్లోగా ఈ కేసుకు పరిష్కారం చూపించాలని కూడా హైకోర్టుకు సూచించింది. కావలి పురపాలక సంస్థ ఎన్నికల్లో వైకాపా తరఫున అలేఖ్య కార్పొరేటర్‌గా పోటీచేసి గెలుపొంది అనంతరం టిడిపి సభ్యుల మద్దతుతో ఛైర్‌పర్సన్ అయ్యారు. దీంతో ఆమె విప్‌ను ధిక్కరించారని ఎన్నికల అధికారిని వైకాపా ఆశ్రయించింది. అయితే విప్‌ను తప్పనిసరిగా తాను అనుసరించాల్సిన పనిలేదంటూ ఆమె హైకోర్టును ఆశ్రయించగా, ఎన్నికల అధికారి నిర్ణయాన్ని కొట్టేసిన హైకోర్టు కేసును పునర్విచారించాలని అభిప్రాయపడింది. దీంతో అలేఖ్య సుప్రీంకోర్టును ఆశ్రయించారు.



కావలి పట్టణంలో
లాయర్ తెలుగు వారపత్రిక శాఖను
ప్రారంభించి ఏడాది అవుతున్న సందర్భంగా
మా హార్ధిక శుభాకాంక్షలు.
- కావలి పాఠకులు

# కార్మికుల మేడే సంబరాలు





8గంటల పనిదినం కోసం సాగిన మిలిటెంట్ పోరాట ఫలితమే మేడే అని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాలకోటయ్య అన్నారు. ఆదివారం మేడే సందర్భంగా స్థానిక వెంగళరావు నగర్ లోని విట్స్ కళాశాల సమీపంలో సిపిఐ పార్టీ జెండాను ఎగురవేసి మేడే వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1886లో అమెరికా పాలకుల కార్మిక పోరాటాన్ని రక్తపుటేరులలో ముంచినందువల్లే ఆ రక్తపు ధారలలోని ఎరుపు కార్మిక జెండాగా ఏర్పడిందని అప్పటినుండి 130 సంవత్సరాలగా మే1న మేడేగా ప్రపంచమంతా కార్మికులు వేడుకలు నిర్వహించుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు డేగా సత్యన్నారాయణ, నీలం వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, మస్తాన్, చలమయ్య, భిక్షులు పాల్గొన్నారు.

### సిపిఐ కార్యాలయంలో...

సిపిఐ కావలి నియోజక వర్గ కార్యదర్శి డేగా సత్యన్నారాయణ పార్టీ జెండాను ఎగురవేసి కార్మికులను ఉద్దేశించి ఎందరో మహానాయకుల పోరాట ఫలితమే ఈ మేడే జరుపుకుంటున్నామని అయినా ఇప్పటికి అధికారులు కార్మికులను వేధించడం మానుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో వావిళ్ల పార్వతమ్మ, నీలం వెంకటేశ్వర్లు, బాలకోటయ్య, అంకయ్య, కార్మికులు పాల్గొన్నారు.

### ఎఐటియుసి ర్యాలీ....

ప్రపంచ కార్మికదినోత్సవాన్ని పురస్కరించుకుని ఎఐటియుసి ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ కార్యాలయం వద్దనుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఎఐటియుసి జెండాను ఆ శాఖ కావలి డివిజన్ కార్యదర్శి నీలం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన దినమే మేడే అని అప్పటి నాయకుల పోరాట ఫలితమే ప్రతి సంవత్సరం మే 1న మేడే జరుపుకుంటున్నామన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఎఐటియుసి పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ నాయకులు అంకయ్య, పార్మతమ్మ, బాల కోటయ్య, డేగా సత్యన్నారాయణ పాల్గొన్నారు.

### ముసునూరులో..

మేడే సందర్భంగా ముసునూరు పాఠశాల సమీపంలో ముసునూరు శాఖ సిపిఐ నాయకులు సుభాష్ చంద్రబోస్ అధ్యక్షతన పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ కార్యదర్శి డేగా సత్యన్నారాయణ కార్మికులను ఉద్దేశించి సందేశమిచ్చారు.

ఈ కార్యక్రమంలో నీలం వెంకటేశ్వర్లు, ఆర్ శ్రీను, ఎమ్.వెంకటేశ్వర్లు, రమేష్, రవి, వెంకటరమణ, తిరుపతి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ స్ఫూర్తితో స్వచ్ఛ భారత్‌డే



కావలిలో మాజీ సైనికుల స్వచ్ఛ భారత్

భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో కావలిలో మాజీ సైనికుల సంఘం కార్యదర్శి దావులూరి ప్రభాకరరావు ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ సైనిక సంక్షేమ శాఖ హైదరాబాదు కార్యాలయం వారి ఆదేశానుసారం స్థానిక ఆర్.టి.సి. బస్టాండు, క్రిస్టియన్ పేట 1వ లైను, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు దరిచేరవని తద్వారా ఆరోగ్యభారత్ సాధ్యమౌతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 28వార్డు కౌన్సిలర్ నున్నా మృదుల, మాజీ కౌన్సిలర్ వెంకట్రావు, ఆలీ రామచంద్రారెడ్డి, హరిప్రసాద్ ప్రజలు పాల్గొన్నారు.

# కొత్తూరులో కన్నుల పండువగా బ్రహ్మోత్సవాలు

- శ్రీ సాయినాధునికి కుంభాభిషేకం
- శ్రీ యోగాంజనేయస్వామికి బ్రహ్మ కలశాభిషేకం
- భక్తజనసందోహంతో కళకళలాడిన కొత్తూరు







ఇందుకూరుపేట మండలంలోని కొత్తూరులో వున్న శ్రీ షిర్డీ సాయిబాబా, శ్రీ యోగాంజనేయస్వామివార్ల తృతీయ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు గత నెల 29న ప్రారంభమై ఈ నెల 3వ తేదీ వరకు కన్నుల పండువగా జరిగాయి.

ఈ వేడుకలతో కొత్తూరు గ్రామం జిల్లావ్యాప్తంగా పెద్దసంఖ్యలో విచ్చేసిన భక్తులతో కళకళలాడింది. ఈ సందర్భంగా స్వామివార్లను శోభాయమానంగా అలంకరించి ఆలయ అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. వేదమంత్రోచ్ఛరణల మధ్య, మంగళవాయిద్యాల మధ్య, పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులు చేస్తున్న స్వామివార్ల నామజపాల మధ్య ఎంతో కోలాహలంగా, ఆనందసందోహంగా స్వామివార్ల తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా సాగాయి. ధర్మకర్తలు శ్రీమతి కలికి శ్రీలత–శ్రీ కలికి కోదండ రామిరెడ్డి నేతృత్వంలో, కొత్తూరు శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం ట్రస్ట్ వారి పర్యవేక్షణలో ఈ బ్రహ్మోత్సవాలు ఆద్యంతం అత్యంత భక్తిశ్రద్ధలతో ఎంతో వేడుకగా జరిగాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గత నెల 29, 30 తేదీల్లో శ్రీ సాయిబాబా మందిరంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. దేవతాప్రార్ధన, గణపతి పూజ, పుణ్యాహవచనం, దీక్షాకంకణ ధారణం, మహాసంకల్పం తదితర విశిష్ట పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. 30వ తేది ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల దాకా నవగ్రహహోమం, శాంతి ప్రాయశ్చిత్త హోమం, అధివాస హోమం, గణపతి మూలమంత్ర హోమం, దత్తాత్రేయ హోమం, అయ్యప్ప హోమం, శ్రీ సాయిబాబా మూలమంత్ర హోమం వగైరా విశేష కార్యక్రమాలను ఎంతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఆ తర్వాత ఎంతో వైభవంగా స్వామివారికి కుంభాభిషేకం నిర్వహించారు. ఈ కుంభాభిషేకంలో గ్రామ ప్రజలు, ప్రముఖులు, వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు. అనంతరం, సాయంత్రం 6 గంటల నుంచి 8.30 గంటల దాకా షిర్డీ సాయినాధునికి మహాపూజ, పల్లకీ సేవ, అష్టావధాన సేవ నిర్వహించి, మహా మంగళ హారతి కార్యక్రమం నిర్వహించారు.

అదేవిధంగా, ఈ నెల 1న శ్రీ యోగాంజనేయస్వామివారి మందిరంలో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మళ్ళీ సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు విశేష పూజలు నిర్వహించారు. 2వ తేదీ ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం శ్రీ షిర్డీసాయినాధ, శ్రీరామ, శ్రీ ఆంజనేయ పరివార దేవతా మూర్తులకు ఎంతో వేడుకగా ప్రాకారోత్సవం నిర్వహించారు. ఆ తర్వాత స్వామివారి గ్రామోత్సవం వైభవంగా జరిగింది. 3 వ తేది ఉదయం 8 గంటల నుంచి శ్రీ యోగాంజనేయస్వామివారికి విశిష్ట పూజలు నిర్వహించి, 11 గంటలకు వైభవోపేతంగా బ్రహ్మకలశాభిషేకం నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు ఈ వేడుకల్లో పాల్గొని భగవన్నామ ధ్యానంతో పరవశించిపోయారు.

ఈ బ్రహ్మోత్సవ సంబరాలతో కొత్తూరు గ్రామం అయిదురోజుల పాటు భక్తజనసంద్రమే అయింది. కొత్తూరు గ్రామప్రజలే కాక, మండలంలోని అనేక గ్రామాల్లో వున్న భక్తులు, జిల్లాలోని అనేకమంది భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి ఈ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివార్లను దర్శించుకుని తరించారు. స్వామివార్ల బ్రహ్మోత్సవాలకు పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులకు ఈ అయిదు రోజుల పాటు ప్రతిరోజు మధ్యాహ్నం నిర్వాహకులు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ బ్రహ్మోత్సవ వేడుకలతో కొత్తూరు గ్రామం భక్తుల రాకపోకలతో కళకళలాడింది.

## తెలుగు పార్టీలు క్లోజ్

(మొదటి పేజీ తరువాయి)

తాను ఆంధ్రాను చూడాలనుకున్నాడు. జగన్ కూడా చెల్లెలు షర్మిళకు తెలంగాణను అప్పగించాడు. అయితే కేసీఆర్ ఇద్దరికీ కొరివికట్టెతో కాల్చినట్లు వాతపెట్టాడు. మొదట తెలంగాణలో తెలుగుదేశంను లేకుండా తుడిచిపెట్టేశాడు. ఓటు–నోటు కేసులో చంద్రబాబును ఇరికించేసి, ఆయనను తన గుప్పిట్లో పెట్టుకున్నాడు. రేవంత్‌రెడ్డి తప్ప మిగతా తెలుగుదేశం పెద్ద తలకాయలనన్నింటిని టిఆర్ఎస్‌లోకి లాగేశాడు. మొన్న గ్రేటర్ ఎన్నికల్లో తెలంగాణలో తెలుగుదేశం స్థితి, పరిస్థితి ఏంటన్నది తేటతెల్లమైపోయింది. తెలుగుదేశంతో పాటు మరో ఆంధ్రా పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ కూడా తెలంగాణలో చాప చుట్టేస్తోంది. ఆ పార్టీకున్న ఏకైక ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి టిఆర్ఎస్‌లో చేరాడు. మిగిలిన వాళ్లు కూడా గట్టిగా నెల, రెండు నెలల్లో టిఆర్ఎస్ గుడారంలోకి పోనున్నారు. తెలంగాణలో వైసిపి జెండాను త్వరలోనే ఎత్తేయడం ఖాయం. కేసీఆర్ పుణ్యమా అని చంద్రబాబు, జగన్‌లిద్దరూ తెలంగాణను వదిలేసి ఆంధ్రాపై దృష్టి పెడితే అంతకంటే కావాల్సిందేముంది.

## బి.పి తెప్పిస్తున్న బీజేపీ

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ నాయకులు ఆరోజు ఏపి మీద అంత సానుభూతి చూపారు. జరిగిన అన్యాయంపై కన్నీళ్లు కార్చారు. మేం అధికారంలోకి రాగానే అన్యాయాన్ని సరిదిద్దుతామన్నారు. మరి అధికారంలోకి వచ్చాక ఏపిపై బీజేపీ నాయకులకు ఆ సానుభూతి లేకుండా పోయింది. మరీ కర్కశంగా వ్యవహరిస్తున్నారు. విభజన సమయంలో ఇచ్చిన హామీలకు, అమలు చేస్తున్న వాటికి పొంతనే వుండడం లేదు. 15వేల కోట్లు లోటు బడ్జెట్ వుంటే, ఆ లోటు మొత్తాన్ని మేమే భర్తీ చేస్తామన్న కేంద్రం, ఇప్పుడు అందులో పావువంతును కూడా భరించడం లేదు. ఏపికి ప్రత్యేక హోదా విషయాన్ని పరిగణనలోకే తీసుకోవడం లేదు. అదేమంటే విభజన చట్టంలో చేర్చలేదంటూ కాంగ్రెస్‌పైకి నెపంను నెడుతున్నారు. మరి ప్రత్యేక హోదా అంశం విభజన చట్టంలో లేదనే విషయం పార్లమెంటులో పదేళ్ల ప్రత్యేకహోదా కావాలని పోరాటం చేసిన వెంకయ్య, అరుణ్‌జైట్లీలకు తెలియదా? ఏపికి ప్రత్యేకహోదా ఇచ్చేందుకు ఏ చట్టాలు అడ్డురావు, ఎవరూ కాదనరు. ఎందుకంటే విభజన పేరుతో ఏపికి నిలువ నీడ కూడా లేకుండా చేశారనే విషయం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు, దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకూ తెలుసు. ఏ రాష్ట్రానికి ఇలాంటి అన్యాయం జరిగి ఉండదు. కాబట్టి ఏ.పికి ప్రత్యేక హోదాపై ఎవరూ అభ్యంతరం పెట్టాల్సిన పరిస్థితి రాదు. కాని ఈ విషయంలో బీజేపీయే నాటకాలాడుతోంది. రాజకీయ ప్రయోజనాల కోణంలో ఏపి భవిష్యత్‌తో, ఈ రాష్ట్ర ప్రజల బ్రతుకులతో బంతాట ఆడుతోంది. రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా చేసిన కాంగ్రెస్‌నే మంచనిపించేలా ప్రవర్తిస్తోంది.

## రాష్ట్రానికి నష్టం

(మొదటి పేజీ తరువాయి)

గతంలో చంద్రబాబు హయాంలోనే కర్నాటక ప్రభుత్వం కృష్ణానదిపై ఆల్‌మట్టి డ్యాం ఎత్తు పెంచడం, మహారాష్ట్ర ప్రభుత్వం గోదావరి నదిపై బాబ్లీ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టడం జరిగాయి. ఈ రెండు ప్రాజెక్ట్‌ల వల్ల ఏపికి నదీ జలాల విషయంలో తీరని నష్టం జరిగింది. ఇప్పుడు ఈ రెండు నదుల విషయంలో పై రెండు రాష్ట్రాలతోనే కాకుండా కొత్తగా ఏర్పడ్డ తెలంగాణతోనూ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. కృష్ణా నదిపై పాలమూరు–రంగారెడ్డి, డిండి అక్రమ ప్రాజెక్టుల నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ ప్రాజెక్టులకు కృష్ణానది యాజమాన్య బోర్డు అనుమతి లేదు. కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ ఆమోదం లేదు. కాని కేసీఆర్ మూర్ఖంగా మొదలు పెడుతున్నాడు. అనుమతులు తీసుకోవాలంటే కుదిరేపని కాదని అతనికి తెలుసు. అందుకే చెప్పా పెట్టకుండా కట్టేస్తున్నాడు. వీటిని అడ్డుకోకుంటే ఆంధ్రానోట్లో మట్టే!

ఈ విషయంలో కేంద్రమే జోక్యం చేసుకోవాలి. అక్కడ చూస్తే బాబు కంటే కేసీఆర్‌కే ప్రాధాన్యతనిస్తున్నారు. అదీగాక, కేసీఆర్‌కు వ్యతిరేకంగా చంద్రబాబు తీవ్ర స్థాయిలో పోలేకపోతున్నాడు. ఓటు–నోటు కేసు అప్పటి నుండి చంద్రబాబుకు కేసీఆర్ భయం పట్టుకుంది. ఆ భయంతోనే ఆయన మీద గట్టిగా పోరాడలేకపోతున్నాడు.

చంద్రబాబుకు ఆ పక్క కేంద్రంతో మొహమాటం... ఇక్కడ కేసీఆర్‌తో పరస్పర అవగాహన... ఈ రాజీధోరణి వల్లే చంద్రబాబు రాజకీయ ప్రయోజనాలేమోగాని, రాష్ట్ర ప్రయోజనాలు మాత్రం బలవుతున్నాయి.


అధునాతన గృహోపకరణాలకు చిరునామా
అమ్మ ఫర్నిచర్ మాల్
మినీబైపాస్‌రోడ్, నెల్లూరు.
Latest & New Models
ప్రతి కొనుగోలు పై డిస్కౌంట్ కలదు






# మళ్లీ...టోల్ గోల!

- ఏర్పాటుకు లోలోపలే సన్నాహాలు
- ఆందోళనకు సిద్ధమవుతున్న నాయకులు

వద్దన్న పని చేయడంలోనే ఆనందం వుందని అనుకుంటున్నారో ఏమో కానీ.. నేషనల్ హైవే అధికారులు సందు దొరికినప్పుడల్లా 'టోల్‌ప్లాజా' వ్యవహారాన్ని పైకి లేపి జనాన్ని హడలగొట్టేస్తున్నారు. మా రోడ్లు మా ఇష్టం. మధ్యలో మీరెవరు అడగడానికి అన్నట్లుంది వారి తీరు. సాక్షాత్తూ కేంద్ర రవాణా మంత్రి చెప్పినా వారెవరూ వినేటట్లు లేరు. వాస్తవానికి టోల్‌ప్లాజాల నిర్మాణాన్ని ఎవరూ వ్యతిరేకించాల్సిన అవసరం లేదు. ఎక్కడ అవసరమైతే అక్కడ నిర్మించుకునేందుకు వారికి అధికారం వుంది. అయితే, ఎప్పుడూ ట్రాఫిక్ రద్దీతో వుండే నగర పరిధిలో టోల్‌ప్లాజా నిర్మించడం వల్ల ప్రజలపై ఆర్థికభారం పడుతుందని, ఇక్కడికి కేవలం 15 కిలోమీటర్ల దూరంలో టోల్‌ప్లాజా వుంది కనుక, ఆ కట్టేదేదో నగరానికి దూరంగా కట్టుకుంటే ప్రజలకు కూడా ఇబ్బంది వుండదనేది ప్రజాప్రతినిధుల అభ్యర్థన. అంతేకాక, ఈ టోల్‌ప్లాజా ఏర్పాటుచేస్తే, ఇక అన్ని వాహనాలు నగరంలోకే ప్రవేశిస్తాయని, దీంతో ప్రమాదాలు పెరిగే ప్రమాదం వుందని కూడా వారు చెప్తున్నారు. ఈ బాధలన్నిటినీ సంబంధిత అధికారులు పెద్దమనసుతో ఆలోచించి, ఉన్నతాధికారులకు కూడా నచ్చజెప్పి వుండి వుంటే ఇంత తతంగమంతా వుండేది కాదు. ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని చెప్పినా పట్టించుకోకుండా, పట్టుబట్టి ఇక్కడ టోల్‌ప్లాజా ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుండడంలో అంతరార్థమేమిటో ఎవరికీ బోధపడడం లేదు. రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్‌తో పాటు, అన్ని పార్టీల నాయకులు కూడా నగర పరిధిలోని కొండాయపాళెం వద్ద జాతీయ రహదారిపై నిర్మిస్తారని భావిస్తున్న టోల్ ప్లాజాను వ్యతిరేకిస్తూనే వున్నారు. ఈ టోల్‌ప్లాజా ఏర్పాటు విషయమై సోమిరెడ్డి తదితరులు గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకురాగా, ముఖ్యమంత్రి వెంటనే స్పందించి రాష్ట్ర కార్యదర్శిని ఢిల్లీకి పంపి టోల్‌ప్లాజా ఏర్పాటును ఎట్టకేలకు నిలుపుదల చేయించారు. కేంద్రం కూడా అందుకు సానుకూలంగానే స్పందించడంతో, ఇక ఆ గొడవ తీరిపోయిందిలే అని ప్రజలు, ప్రజాప్రతినిధులు సంబరపడ్డారు.

అయితే, వూరకే వుంటే ఊరా పేరా.. అన్న సామెతగా, కొద్ది కాలం గడిచాక అందరూ మర్చిపోయుంటారని అనుకున్నారో ఏమో.. మళ్ళీ ఇక్కడ టోల్‌ప్లాజా ఏర్పాటుకు లోలోపలే సన్నాహాలు జరుగుతున్నాయని తెలిసి ప్రజా ప్రతినిధులు ఆందోళన చెందుతున్నారు. అవసరమైతే పోరాటానికైనా సిద్ధమని పలువురు ప్రజాప్రతినిధులు స్పష్టం చేస్తున్నారు.


గతంలో టోల్‌ప్లాజా షెల్టర్‌ను కూల్చేసిన దృశ్యం






## ఉత్తరక్రియలు

ప్రేమానురాగాలు పంచి,
బాధ్యతాయుతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దిన మాతృమూర్తి
**శ్రీమతి బీద జయమ్మ గారు**
తే.19.4.2016న దైవసన్నిధికి చేరారు.
వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
భాదాతప్త హృదయాలతో...

బీద రఘురామయ్య (భర్త)

బీద మస్తాన్‌రావు - మంజుల
ఛైర్మెన్, బిఎంఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్,
రాజధాని అభివృద్ధి కమిటీ సభ్యులు,
మాజీ శాసనసభ్యులు, కావలి.

బీద రవిచంద్ర - జ్యోతి
టిడిపి జిల్లా అధ్యక్షుడు,
శాసనమండలి సభ్యులు

బీద శ్రీధర్ - లక్ష్మి

బీద గిరిధర్ - సుజన
అధ్యక్షుడు, పైడేరు ఎస్కేప్ ఛానల్ - 2

బత్తిన రజని - వెంకట సుధాకర్

**ఉత్తరక్రియలు:** తే. 11.5.2016న అల్లూరు మండలం, ఇస్కపల్లి గ్రామములో మా స్వగృహమున జరుగును. కావున తెలియజేయడమైనది.

Edited, Published, Printed & Owned by **THUNGA SIVAPRABHATH REDDY**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at **Roopa Graphics**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-**THUNGA SIVAPRABHATH REDDY,** Executive Editor-**G.SREENIVASULU REDDY**. e-mail: roopagroup@yahoo.com